

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




ఒంటిమిట్టలో హెలీప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, అధికారులు. టీటీడీ బోర్డు సభ్యులు -నెల్లూరు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :


| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 6 | ది. 2-4-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 6 | Date : 2-4-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


## అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం





**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** లోక్ సభలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమరావతికి బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై దాదాపుగా రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఈ చర్చలో టీడీపీ, జనసేన, వైసీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం లోక్ సభ స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ఈ బిల్లుకు ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు. కాగా గురువారం ఈ బిల్లు రాజ్యసభ ముందకు వెళ్లనుంది. అనంతరం రాష్ట్రపతి ముందుకు బిల్లు వెళ్లనుంది. కాగా రాష్ట్ర విభజన అనంతరం 2014-2019 మధ్య కాలంలో తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు అమరావతిని రాజధానిగా ప్రకటించి, దాని అభివృద్ధికి భారీగా నిధులు వెచ్చించారు. అయితే, 2019లో అధికార మార్పిడి తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ శాసనసభ గత మార్చి 28న ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 5ను సవరించి, అందులో అమరావతి పేరును రాష్ట్ర నూతన రాజధానిగా చేర్చాలని కేంద్రాన్ని కోరింది. ఆ విన్నపాన్ని మన్నిస్తూ కేంద్రం నేడు ఈ చట్టసవరణ ప్రక్రియను చేపట్టింది.

# ఏపికి అమరావతే ఏకైక రాజధాని

- ఎవరూ అంగుళం కూడా కదల్చలేరు
- పార్లమెంటులో బిల్లుపై స్పందించిన సీఎం
- చేనేతలకు అండగా దండగా ప్రజా ప్రభుత్వం
- రాష్ట్రంలో 5 చోట్ల హ్యాండ్లూమ్ క్లస్టర్ల ఏర్పాటు
- సుపరిపాలనా మహాయజ్ఞాన్ని అడ్డుకుంటే సహించేది లేదు
- రాష్ట్రంలో కొందరు చేసేవి హిట్ అండ్ రన్ నేర రాజకీయాలు
- నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు



**నెల్లూరు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇక అమరావతే ఏకైక రాజధాని అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎవరూ అంగుళం కూడా రాజధానిని కదల్చలేరని ఆయన అన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి... ప్రజావేదిక సభలో ప్రసంగించారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని.. లోక్‌సభలో చట్టబద్ధత బిల్లుకు ఆమోదం పొందటం ఆంధ్రులకు దక్కిన గౌరవమని సీఎం అన్నారు. బిల్లు ఆమోదంతో అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని తెలిపారు. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి.. ఈ బిల్లుకు మద్దతు పలికిన పార్టీలకు రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేశారు. గత పాలకులు మూడు ముక్కలాటతో విధ్వంసం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆక్షేపించారు. రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం పెడితే కనీసం శాసనసభ సమావేశాలకు కూడా ఆ పార్టీ హాజరు కాలేదన్నారు. రాజధాని ప్రాంతాన్ని స్మశానమని, ఏడారి అని, ముంపు ప్రాంతమని ఎగతాళి చేసి ఆనందించారని సీఎం ఆరోపించారు.

**సంక్షేమానికి పెద్దపీట..** ప్రతీ నెలా మొదటి తేదీన పేదల సేవలో ద్వారా పెద్ద ఎత్తున సంక్షేమం చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు అంతా పేదల సేవలో ఉంటున్నామని తెలిపారు. ప్రతీ నెలా రూ.2,750 కోట్లను పెన్షన్ల కోసం వ్యయం చేస్తున్న ప్రభుత్వం ఏపీనే అని సీఎం వివరించారు. పొరుగున తమిళనాడులో కేవలం రూ. వెయ్యి మాత్రమే పెన్షన్ గా ఇస్తున్నారని అన్నారు. ప్రజలపై ఉన్న అభిమానం తోనే పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాల్ని చేయగలుగుతున్నామని సీఎం వివరించారు. గత ఏడాది జూన్ లో తల్లికి వందనం కింద ఆర్థిక సహకారం అందించామని.. ఈ ఏడాది జూన్ లోనూ తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. దీపం 2.0 కింద ఏడాదికి 3 ఉచిత సిలెండర్లను ఇస్తున్నామని త్వరలోనే ప్రతీ ఇంటికీ పైప్ ద్వారా గ్యాస్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. దీని కోసం ఏడాదికి రూ.2400 సబ్సీడిని కూడా వినియోగదారుల ఖాతాల్లో వేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్వాన్సుగా రూ.1300 కోట్లను ఇచ్చిందని గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. 25 వేల కుటుంబాల్ని దత్తత తీసుకునేందుకు అదానీ ట్రస్టు కూడా ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు.

**జువ్వలదిన్నెపై దుష్ప్రచారం..** ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు పాతచెరువుకు సోమశిల కాలువ నుంచి నీటిని తరలించేందుకు రూ.34 కోట్లతో పనులు చేపడతామని దీనిపై తక్షణం ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఏడాది అక్టోబరు నాటికి చెరువును నింపుతామని భరోసా ఇచ్చారు. నీటి భద్రత కోసం స్థానిక వింజమూరు ప్రజలు వేసిన ఒక్క అడుగుకు ప్రజా ప్రభుత్వం వంద అడుగులు ముందుకు వేసి తోడుగా నిలబడుతుందన్నారు. రూ.70 లక్షల వ్యయంతో చెరువును పునరుద్ధరణకు తీసుకున్న చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. నీటి సంరక్షణ కోసం ప్రజలు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందని .. రామాయపట్నం పోర్టు, దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ సెంటర్ తో పాటు రక్షణ పరికరాలు, మానవ రహిత విమానాలు తయారవుతాయని .. ఇఫ్కో సెజ్ లో ఏర్పాటు కానున్న సౌర ఫలకాల తయారీ సహా వేర్వేరు పరిశ్రమల ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని 2018 లోనే కేంద్రానికి లేఖ రాసి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేసినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రూ.285 కోట్లతో దీని నిర్మాణం చేపట్టామని.. దీనిని వక్రీకరించి కొందరు హిట్ అండ్ రన్ నేరాల రాజకీయం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. 2019-24 మధ్య జరిగిన అరాచక, విధ్వంస పాలన కొనసాగిందని అలాంటి వ్యక్తిని తన జీవితంలో చూడలేదని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎవరూ మత్స్యకారులకు అన్యాయం చేసే పరిస్థితి ఉండదన్నారు. తమిళనాడు నుంచి వచ్చే మత్స్యకారులు ఎవరూ మన జలాల్లో చేపల వేట చేయకుండా నిఘా పెట్టాలని నెల్లూరు, తిరుపతి కలెక్టర్లను సీఎం వేదిక నుంచి ఆదేశించారు.

**నేతన్నలకు వెన్నుదన్నుగా ఉచిత విద్యుత్..** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఇవాల్టి నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. 93 వేల చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకూ, 11,488 పవర్ లూమ్ లకు 500 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్ అందిస్తామని తెలిపారు.

## నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-నా రాజధాని అమరావతి

-నారా లోకేష్,విద్య, ఐటి శాఖల మంత్రి.

**అమరావతి,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** అని ఐదుకోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చారిత్రాత్మకమైన రోజుకు దేశ పార్లమెంటు వేదిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని నినాదంతో అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్ధత కల్పించే అమరావతి బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. కేంద్రప్రభుత్వానికి, మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అమరావతి విజయం .. ఆంధ్రప్రదేశ్ ప్రజల విజయం.. ఇది రైతుల త్యాగాలకు దక్కిన దైవ ఆశీస్సులు.. శాంతి యుత పోరాటానికి దక్కిన ఫలితం.. కోట్లాది ప్రజల కోరికను గౌరవించిన కేంద్రం ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధానిగా చరిత్ర-సంస్కృతికి ఆలవాలమైన అమరావతిని నిలిపింది. జై ఆంధ్రప్రదేశ్..జయహో అమరావతి..


**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA**

O.S. No. 810 of 2024

Between:

Kakani Tirumala Rao -----------Plaintiff

AND

Yarramsetty Durga Prasad -----------Defendant

**DEFENDANT:**

Yarramsetty Durga Prasad, S/o Ranga rao, R/o. Chopparametla Sivaru, Chinna Chopparametla, Agiripalli Mandal, Eluru District -- 521211.

పై నెంబర్ దావాలోని మీరు ప్రతివాదిగా ఉన్నారు. శ్రీ సమన్లు (Notice) పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నాందున ఈ ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తము ది.17-4-2026 తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఈ రోజు ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలుసుకోవలెను. లేనిచో ఈ దావా మీకు పరోక్షముగా తీర్మానించబడును.

**వాయిదా తేదీ: 17.04.2026**

**//శ్రీ కోర్టు వారి అనుమతితో//**

ఇట్లు

**Mathi Syam**, Advocate

D.No: 30-9-7, A.B. Homes, F.F.-2, Namburi Vaari Veedhi, Durga Agraharam, Vijayawada-2

Cell No: 9297051666



**మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జి : కృష్ణా : గుడివాడ వారి కోర్టులో**

జి.డబ్ల్యు.ఓ.పి.నెం : 99/2025

బిట్వీన్ :

మరడా రామారావు -----పిటీషనర్

మరియు

మరడా లీలా గీతాంజలి -----రెస్పాండెంట్

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనర్ అయిన మరడా రామారావు అను వారు, వారి మైనర్ పిల్లలు అయిన కుమార్ శ్రీ రంగసాయి మరియు వాగ్దేవి అను వారలకు పిటిషనరును గార్డియన్‌గా నియమించుటకు మరియు వారి కస్టడీని కోరుచూ పై నెంబరు పిటిషను దాఖలు చేసియున్నారు. అందుపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు వున్న యెడల ది.17-04-2026వ తేదీ ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయ బడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**వాయిదా : 17-04-2026**

ఇట్లు

**కె.యశోద యామిని దేవి**

అడ్వకేట్

గుడివాడ, కృష్ణాజిల్లా


# కోగంటి చూపు బిజెపి వైపు...?

- పేదలకు ఉపయోగపడే పదవి ఇస్తే కాషాయం కండువా కప్పుకోవడానికి రెడీ అంటున్న కోగంటి
- బిజెపి అధిష్టానం తనతో సంప్రదింపులు జరుపుతోందంటున్న కోగంటి సత్యం
- ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల సంక్షేమం కోసమే కమలం తీర్థం పుచ్చుకోవాలనుకుంటున్న కోగంటి
- ఈసారి వసంత కృష్ణ ప్రసాద్ ఎక్కడ పోటీ చేసినా ఓడిస్తామన్న కోగంటి

(వార్తా ప్రభ బ్యూరో చీఫ్)



**జి.కొండూరు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం చూపు భారతీయ జనతా పార్టీ( బిజెపి)వైపు మళ్ళింది.ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల సంక్షేమం కోసమే కమలం తీర్థం పుచ్చుకోవాలనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామంలోని గరికపాటి జయపాల్ నివాస గృహంలో బుధవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోగంటి సత్యం బిజెపిలో చేరబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. అయితే మైలవరం నియోజకవర్గం ప్రజానీకానికి ఉపయోగపడే కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రజలకు ఉపయోగపడే కార్పొరేషన్ పదవి ఇస్తే తాను తప్పకుండా కమలం కండువా కప్పుకోవ డానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. ఇప్పటికే బీజేపీ అధిష్టానం తనతో సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలియజేశారు. 2029 లోనూ తిరిగి తెలుగుదేశం పార్టీ(బిజెపి) అధికారాన్ని చేపట్టబోతుందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2034లో అధికారంలోకి వస్తుందని ఆయన జోష్యం చెప్పారు.మరోవైపు పవన్ కళ్యాణ్ కి కాపు సామాజిక వర్గంలో బలం పెరిగిందని పేర్కొన్నారు.బిజెపికి పేద ప్రజల ఆదరణ పెరుగుతోందని అన్నారు.ఈసారి వసంత కృష్ణ ప్రసాద్ మైలవరంలో పోటీ చేసినా,నందిగామలో పోటీ చేసిన ఎక్కడ పోటీ చేసినా ఓడిస్తామని వెల్లడించారు.

## "వన్ మంత్... వన్ విలేజ్.. ఫోర్ విజిట్స్" పై కలెక్టర్ హిమాన్షు శుక్ల ను అభినందించిన సీఎం



**నెల్లూరు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** నెల్లూరు జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న వన్ మంత్... వన్ విలేజ్... ఫోర్ విజిట్స్ " కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబునాయుడు మెచ్చుకున్నారు. వింజమూరు ప్రజా వేదిక సభలో సీఎం ప్రత్యేకంగా ఈ కార్యక్రమంపై ప్రస్తావించారు. ఒక నెలలో ఒక గ్రామంలో నాలుగు సార్లు రెవెన్యూ అధికారులు పర్యటించి ఆ గ్రామంలో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు కృషి చేస్తారని, దీంతో రెవెన్యూ సమస్యలు చాలావరకు తగ్గుముఖం పడతాయని సీఎం అన్నారు. ఈ కార్యక్రమాన్ని వినూత్నంగా ప్రవేశపెట్టిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. తొలుత ఎగ్జిబిషన్ స్టాల్స్ ను పరిశీలించిన సీఎం ఛాంపియన్ ఫార్మర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమం కూడా జిల్లాలో బాగా అమలు చేస్తున్నారని, వ్యవసాయ రంగంలో రైతులను చైతన్యపరిచేందుకు, నూతన విధానాలను ఛాంపియన్ ఫార్మర్ల ద్వారా ఇతర రైతులకు పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్, ఛాంపియన్ ఫార్మర్ కార్యక్రమాలను సీఎం ప్రత్యేకంగా పేర్కొంటూ కలెక్టర్ హిమాన్షు శుక్ల ను అభినందించారు.

# ఇసుక అక్రమార్కులపై అధికారుల దాడులు

- ఫెర్రీలో ఇసుక రీచ్ పై దాడులు జరిపిన తహసీల్దార్,సిఐ
- ఐదు ట్రాక్టర్లు స్వాధీనం.. ఒక్కో ట్రాక్టర్ కు రూ.10 వేలు జరిమానా





**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** కృష్ణా నది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. ఫెర్రీలోని ఇసుక రీచ్ పై బుధవారం దాడులు చేశారు. ఇసుక లోడింగ్ కోసం వచ్చిన ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని వాల్టా యాక్ట్ ప్రకారం ఒక్కొక్క ట్రాక్టర్ కు రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు. ట్రాక్టర్లను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. ఇసుక లోడింగ్ చేస్తున్న వారిని హెచ్చరించారు. రీచ్ లో పోలీస్ పహారా ఏర్పాటు చేశారు. కాగా అధికారుల రాకను గమనించిన వసూళ్లకు పాల్పడే తెలుగు తమ్ముడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడుల్లో ఇబ్రహీంపట్నం రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


**గ్రామ పంచాయితీ కార్యాలయం, చిన్నగొల్లపాలెం**

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం.3/2026** **తేది. 29.03.2026**

కృష్ణాజిల్లా, కృత్తివెన్ను మండలం, చిన్నగొల్లపాలెం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.30.03.2026 వ తేది మధ్యాహ్నం 10.00 గం॥లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 11.00 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఐదుగురు వ్యక్తుల సేవలు (5) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | పారిశుధ్య నిర్వహణగా పనిచేయుటకు ఇద్దరు వ్యక్తుల సేవలు (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 4) | పంచాయితీ గుమస్తాలుగా పనిచేయుటకు ఇద్దరు వ్యక్తుల సేవలు (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీ పెనుమాల సునీల్
సర్పంచ్
గ్రామ పంచాయితీ -చిన్నగొల్లపాలెం

సం/- శ్రీ గుర్రం నాగ లక్ష్మయ్య
కార్యదర్శి
గ్రామ పంచాయితీ -చిన్నగొల్లపాలెం

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

● దంటగుంట్ల గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ● బాపులపాడు మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం







**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు బుధవారం బాపులపాడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దంటగుంట్ల మరియు కాకులపాడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం 'ఎన్టీఆర్ భరోసా' పథకం ద్వారా లబ్ధిదారులకు అత్యధిక పెన్షన్ అందిస్తూ అండగా నిలుస్తోందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. దంటగుంట్ల గ్రామంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, ఎమ్మెల్యే స్వయంగా అధికారులు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులు ఇతర లబ్ధిదారులను పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని వారికి పెన్షన్ సొమ్ము అందచేశారు. పెన్షన్ల పంపిణీ అనంతరం అదే గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సాధారణ వ్యక్తిగా మారిపోయి, కూలీలతో కలసి స్వయంగా పలుగు, పారా పట్టుకుని వారితో కలిసి కొంతసేపు పనిచేశారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ఉపాధి పనుల నాణ్యతను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా యార్లగడ్డ పలు నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేశారు. దంటగుంట్ల గ్రామంలో రూ. 5.00 లక్షలతో ఏర్పాటు చేసిన బోర్‌వెల్, అలాగే ఎంపీ లాడ్స్ నిధులు రూ. 7.00 లక్షలతో నిర్మించిన మోటార్ మరియు హెచ్‌డీపీఎఫ్ పైప్‌లైన్ పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. గ్రామంలో రూ. 2.14 లక్షలతో నిర్మించిన డొంక రోడ్డును ప్రారంభించారు. బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో సుమారు రూ. 50.00 లక్షల భారీ వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, దంటగుంట్ల గ్రామ సర్పంచ్ యజ్జువరపు వెంకట రంగారావు, జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, బాపులపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు వడ్డీ శివనాగేశ్వరరావు, టిడిపి నాయకులు పుట్టా సురేష్, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, చింతల వెంకట అప్పారావు, చలసాని శ్రీనివాసరావు, జాస్తి భూపతి, అన్నే చైతన్య, గలావలి వీర వెంకట సత్యనారాయణ, యజ్జువరపు శ్రీనివాసరావు, నోచర్ల శ్రీనివాసరావు, చెన్నుబోయిన వీర వెంకట్రావు, కాలి రమేష్, దన్నే దుర్గారావు, దాసరి కిషోర్, వరిగంజి కిషోర్, దన్నే మల్లిఖార్జునరావు, రాజులపాటి నాగరాజు, చల్లగుళ్ల సందీప్, లంకా అజయ్, కొల్లూరు చంద్రకాంత్, అట్లూరి శ్రీనివాసరావు, కాటూరి విజయభాస్కర్, యజ్జువరపు గణపతి, చంద్రమౌళి మరియు ఎన్డీయే పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం హైస్కూల్ లో నోట్ పుస్తకాలు పంపిణీ



**పెడన,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం పోలవరం గ్రామంలోహైస్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేసారు. గత సంవత్సరం నూతనంగా ఏర్పడిన హైస్కూల్ నందు ప్రస్తుత సంవత్సరం 10 వ తరగతి లో ప్రవేశించిన విద్యార్థిని విద్యార్థులు కు కారుపర్తి సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుమారులు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం మాజీ సర్పంచ్ కారుపర్తి శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## లేబర్ కోడులను రద్దు చేయాలి..




**తిరువూరు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** కార్మికులు పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలు గు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వ ర్యంలో కార్మికులు తిరువూరు బోసు బొమ్మ బస్ స్టాప్ సెంట ర్లో ఆందోళన చేశారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కోరుతూ 36 కోట్ల మంది కార్మికులు ఫిబ్రవరి 12న దేశవుత సమ్మె చేసినప్ప టికీ కేంద్ర ప్రభుత్వం పట్టించు కోకుండా ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలు చేయాలని నిర్ణయించడం దుర్మార్గమని సిఐటియు జిల్లా నాయకులు బి.వెంకటేశ్వరరావు అన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మివరాహ స్వామి ఆలయ నిర్మాణ పూజలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర రామచంద్రపురం గ్రామంలో వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో అంగరంగ వైభవంగా భక్తుల సమక్షంలో శ్రీలక్ష్మి వరాహస్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశిరెడ్డి రమా శ్రీనివాసరెడ్డి దంపతులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుంచి డిజిటల్ చెల్లింపుల విధానంలో కీలక మార్పులు

● ఓటీపీ వ్యవస్థలో మార్పులు, భద్రతా నిబంధనలు మరింత కఠినతరం

● స్కామర్లను అరికట్టేందుకు బ్యాంకుల నూతన చర్యలు

(డాక్టర్ రవి కుమార్ బొప్పన)

దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఏప్రిల్ 1, 2026 నుంచి పలు కీలక మార్పులు అమలులోకి రానున్నాయి. పెరుగుతున్న సైబర్ మోసాలను దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త భద్రతా నిబంధనలను ప్రవేశపెడుతున్నాయి. ఈ మార్పుల్లో ముఖ్యంగా డైనమిక్ టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ విధానం అమలు చేయబడుతుంది. అంటే, వినియోగదారు చేసే ప్రతి లావాదేవీ ఎక్కడి నుంచి జరుగుతోందో, ఎలా జరుగుతోందో బ్యాంకింగ్ వ్యవస్థ పరిశీలించి, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే గుర్తించేలా ఏర్పాట్లు చేయనున్నారు. అలాగే బ్యాంకింగ్ యాప్‌లలో స్క్రీన్‌షాట్‌లు, స్క్రీన్ రికార్డింగ్‌లను పూర్తిగా నిరోధించే విధానం అమలులోకి రానుంది. దీనివల్ల ఎనీ డెస్క్ వంటి యాప్‌ల ద్వారా స్కామర్లు వినియోగదారుల సమాచారాన్ని దొంగిలించే అవకాశాలు తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.

ఇక వినియోగదారుల భద్రతను మరింత పెంచేందుకు రాత్రి సమయంలో లావాదేవీలను నియంత్రించే ప్రత్యేక సౌకర్యాన్ని కూడా బ్యాంకులు అందుబాటులోకి తీసుకురానున్నాయి. వినియోగదారు కోరుకుంటే రాత్రి 11 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఖాతాలో నుంచి ఎలాంటి డెబిట్ జరగకుండా లాక్ చేసుకునే అవకాశం ఉంటుంది. అదేవిధంగా, అనుమానాస్పద యాప్‌లు, మాల్వేర్ డౌన్‌లోడ్ చేసిన వెంటనే హెచ్చరికలు ఇవ్వబడతాయి. ఓటీపీ వ్యవస్థలో కూడా పెద్ద మార్పు తీసుకువస్తూ, ఇకపై ఎస్ఎంఎస్ ద్వారా ఓటీపీ పంపడం తగ్గించి, బ్యాంకింగ్ యాప్ లేదా ప్రత్యేక ఆథెంటికేషన్ యాప్‌ల ద్వారా మాత్రమే ఓటీపీ అందే విధానం ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. దీనివల్ల ఓటీపీ మోసాలను గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

పెద్ద మొత్తాల లావాదేవీలపై అదనపు భద్రతా చర్యలు కూడా అమలు చేయనున్నారు. సాధారణంగా చిన్న మొత్తాల లావాదేవీలకు భిన్నంగా, ఆకస్మికంగా భారీ మొత్తాలు ట్రాన్స్‌ఫర్ చేసే సందర్భాల్లో వినియోగదారుని గుర్తించేందుకు సెక్యూరిటీ ప్రశ్నలు అడిగే విధానం ప్రవేశపెడతారు. అలాగే "బిహేవియర్ బయోమెట్రిక్స్" అనే ఆధునిక సాంకేతికతను ఉపయోగించి, వినియోగదారుడి టైపింగ్ విధానం, మొబైల్ వినియోగ తీరు వంటి అంశాల ఆధారంగా నిజమైన వినియోగదారుడేనా లేదా అనేది నిర్ధారించబడుతుంది. రూ.5 లక్షలు, రూ.8 లక్షలు, రూ.10 లక్షల వంటి పెద్ద మొత్తాల లావాదేవీలకు ఆధార్ లింక్, ఫింగర్‌ప్రింట్ లేదా ఫేస్ స్కాన్ వంటి బయోమెట్రిక్ ధృవీకరణ తప్పనిసరి చేసే అవకాశముంది. ఈ సమగ్ర భద్రతా మార్పులు అమలులోకి వస్తే, డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారుతాయని అధికారులు పేర్కొంటున్నారు.

## చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభించిన ఎంఎల్ఏ కాగిత



**పెడన,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** బ్రహ్మపురం లోని శ్రీ సదాశివలింగేశ్వర వీవర్స్ కో - ఆపరేటివ్ సొసైటీ నందు చేనేత కార్మికుల కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ రోజున ప్రభుత్వం చేనేత కార్మికుల కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. పెడన నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2624 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు ఉచిత విద్యుత్ లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇంకా అర్హులు ఎవరైతే ఉన్నారో వారి వివరాలు అందిస్తే వారికి కూడా ఈ పథకం అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కాగిత అన్నారు. చేనేత పరిశ్రమకు పూర్తిగా అండగా ఉండాలన్న ముఖ్యమంత్రి ఆశయమని,అందుకే మగ్గం ఉన్న చేనేత కుటుంబానికి రూ.25 వేలు లు ప్రకటించారని ఇందుకోసం బడ్జెట్ లో రూ.250 కోట్లు ప్రకటించారని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల చేనేత మంత్రి సవితమ్మ రాష్ట్రంలో చేనేత కార్మికులు ఉన్న నియోజకవర్గ ఎమ్మెల్యే లతో సమావేశం ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు అండగా ఉంటానికి వారి జీవనోపాధి మెరుగుపరచటానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోవాలి అని చర్చించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షమంది చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకం ప్రభుత్వం అమలుకు శ్రీకారం చుట్టిందని ఆర్థిక సమస్యలు ఉన్నపటికీ రూ 150 కోట్లు ఈ పథకానికి ప్రభుత్వం వెచ్చిస్తుందని అన్నారు. అలాగే సహకార సంఘాలకు ఉన్న బకాయిలు కూడా ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు విడుదలకు కృషి చెయ్యాలని కోరారు. అలాగే ఇటీవల విడుదల చేసిన త్రిఫ్ట్ ఫండ్ నిధులు కొంత మేరకు విడుదల కావలసి ఉందని వాటిని కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు అయ్యేలా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య వాసు చేనేత జౌళి శాఖ అధికారులు రాజశేఖర్ కూటమి నాయకులు చేనేత సహకార సంఘాల మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు

## రత్నగిరిపై నూతన కలెక్టరుకు పూర్ణకుంభ స్వాగతం



**రౌతులపూడి / అన్నవరం,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ గా ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ భాద్యతలు శ్వీకరించిన తదు పరి బుధవారం కుటుంబ సమేతంగా అన్నవరం శ్రీ రామా వీరవెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ. ఓ వేంద్ర త్రినా థరావు కలెక్టర్ దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం వేదపండితు లుచే వేదఆశీర్వచన చేయగా స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఆయనకు ఈ.ఓ అందజేశారు.

## కేంద్రం కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలి



**కృత్తివెన్ను,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** దేశంలో ఉన్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడులుగా విభజించిందని రేపటి నుండి అమల్లోకి వస్తున్న ఆ నాలుగు కోడులకు అందుకు నిరసనగా ఈరోజు బ్లాక్ డే గా పరిగణిస్తూ కృత్తివెన్ను వంటిల్లు చీ216 రోడ్డు వద్ద కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమ్మాలపాటి రవి ఆధ్వర్యంలో కృత్తివెన్ను మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీను సమక్షంలో భవన నిర్మాణ కార్మికులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు మండల అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేదని దేశంలో ఉన్న వ్యవసాయ, భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మిక 44 సంఘాలు రద్దు చేసి నాలుగు కోడలుగా విభజించిందని దానివల్ల రైతులకే కాక భవన నిర్మాణ కార్మికులకు ఇతర నిర్మాణ సంఘాల వారికి అన్యాయం జరుగుతుందని ఈ నాలుగు కోడలు రద్దుచేసి పాత చట్టాలను యధాతధంగా కొనసాగించాలని ఆయన తెలియజేశారు. గతంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు లో 9 రకాల పథకాలు ఉండేవని రాష్ట్ర ప్రభుత్వం మార్చి ఒకటో తారీకు నుండి వాటిలో నాలుగింటిని మాత్రమే అమల్లోకి తెచ్చిందని గతంలో2014 సంవత్సరం మాదిరిగా 9 సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింపచేసేలా జీవో జారీ చేయాలని ఈనెల ఆరో తారీకు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే నిరసనకు పెడన నియోజకవర్గం నుండి భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన విజయవంతం చేయాలని ఆయన కార్మికులను కోరారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు టి. నరసింహమూర్తి, తాతాజీ, శరణం శ్రీను, అలెగ్జాండర్, అంకాని శ్రీను, రేవు రమేష్, సంసోన్ తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం అన్న ప్రసాద వితరణ





**విసన్నపేట,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఏ కొండూరు రోడ్డు లోని అయ్యప్ప స్వామి మండలపీఠం లో హరిహరాసతుడు అయ్యప్ప స్వామి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు గురుస్వామి ఓలేటి దుర్గారావు తెలియజేశారు. అయ్యప్ప స్వామిని హరిహర సుతుడని ధర్మశాస్త్ర మణికంఠుడని కూడా పిలుస్తారని ఆయన చెప్పారు. అయ్యా అంటే విష్ణువు అని అబ్బా అంటే శివుడని ఇద్దరి పేర్ల సంగమమే అయ్యప్ప నామం పుట్టిందని మహర్షి అనే రాక్షసిని చంపి అయ్యప్ప శబరిమలలో వెలిశారని తెలిపారు. కేరళలో శబరిమలై హిందువుల ప్రధాన యాత్ర స్థలాలలో ఒకటిని శబరిమలైలో అయ్యప్పను బ్రహ్మచారిగా పూజిస్తారని శబరిమలయలోని ప్రధాన దేవాలయమే కాకుండా అనేక దేవాలయాలు కూడా ఉన్నాయని కేరళలోని కుళతుపులలో అయ్యప్పను బాలుని రూపంలో పూజించడం జరుగుతుందని అచ్చన్ కోవిల్ లో పుష్కల పూర్ణ అనే ఏవేరుల సమేతుడైన అయ్యప్పను పూజిస్తారని శబరిమలైలోనే అయ్యప్ప సన్నిధికి వేట ఐదు కోట్ల మంది భక్తులు దర్శనార్థులై వచ్చి వెళ్తూ ఉంటారని గురుస్వామి తెలియజేశారు. స్వామివారి జన్మదిన ఉత్సవ మహోత్సవ సంబరాలు లో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను ), జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, నరసాపురం చింతల ప్రసాద్ రెడ్డి, వేమిరెడ్డిపల్లి గ్యాస్ డీలర్ నెక్కలపు సుబ్బారావు, మాధవరెడ్డి విశ్రాంత టెలిఫోన్ ఉద్యోగి గోపాల్, హిందుస్థాన్ నరసింహారావు, వైసీపీ మండల నాయకులు సతీష్, ఫైర్ డిపార్ట్మెంట్ సుబ్బారావు, టిడిపి మండల యూత్ నాయకులు రాయల కిట్టు, కొండ పర్వ కోఆపరేటివ్ మాజీ అధ్యక్షులు జి చంద్రశేఖర్, ముత్తం శెట్టి వంశీ, ట్రాక్టర్ మెకానిక్ ప్రసాద్, కావూరి రామకృష్ణ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను కాపాడి టీడీపీ వర్మకు కేటాయించిన స్థలాన్ని రద్దు చేయండి

### -సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు








**కాకినాడ, ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** కోట్లాది రూపాయల విలువైన ప్రజల ఆస్తి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ఇటీవల టూరిజం శాఖ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు కేటాయించిన స్థలాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో నూతన కాకినాడ జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ఎంఎన్ హరేంద్ర ప్రసాద్' ని మర్యాదపూ ర్వకంగా కలిసి అనంతరం మొట్టమొదటి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ టూరిజం శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ ఎంఎస్ నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు వాస్తవంగా జీవో నెంబర్ 17లో వర్మకు మూడు ఎకరాల నాలుగు సెంట్లు స్థలం ఇక్కడే ఉందని ప్రాంతం చూపించలేదని కానీ అనధికారికంగా ఆర్అండ్బి ఇరిగేషన్ తదితర శాఖలు వర్మ స్థలం ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయని మధు ఆరోపించారు. రాష్ట్రంలోనే పేరుగాంచిన గర్ల్స్ పాలిటెక్నిక్ హాస్టల్ పక్కనే ఫైవ్ స్టార్ హోటల్స్ నిర్మిస్తారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఒకపక్క ఆయుర్వేద 30 పడకల ఆసుపత్రి పూర్తయిన దానిని ప్రారంభించకుండా ఎందుకు నాటకాలు ఆడుతున్నారని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రి పక్కనే మెడికల్ కాలేజ్ నిర్మించకుండా పిఠాపురంకు తరలిస్తా రా ఇది ఎంతవరకు న్యాయమని ఆయన అధికారులను కోరారు. అధికారులను మంత్రులను కలిసి శాంతియుతంగా వినతి పత్రాలు అందజేస్తున్నామని అయినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఇక పోరాటాల మార్గం చేపడుతామని మధు పిలుపునిచ్చారు జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో కాకినాడ జిల్లా సిపిఐ కార్యదర్శి కే బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బిలి శ్రీనివాస్, ఏఐటియుసి నాయకులు రాజేష్, మహిళా సమాఖ్య నాయకురాలు పద్మ, భవాని, అరుణ తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీకి ఆసరాగా నిలిచిన మునిపెడ దళితవాడ యువత



**కృత్తివెన్ను,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** మునుపెడ లో చేపల చెరువుల దగ్గర పని చేసుకుంటూ ఉంటున్న ఎ స్ టీ సామాజిక వర్గానికి చెందిన మరియమ్మ అనే యువతి గర్భవతిగా ఉండటంతో ఆమెకు తగినంత పోషణ లేక కుటుంబ పరిస్థితి కటిక బీద స్థితి ప్రభుత్వం నుంచి ఎలా ఒటి ఫలాలు అందాక పోవడం తో ఈ విషయాన్ని గ్రహించిన గ్రామం లో యువకులు స్పందించి ఆమెకు సహాయ పడేందుకు ముందుకు కదిలారు అందరూ తమకు తోసిన సహాయాన్ని మరియమ్మకు ఈ సమయాల్లో కావలసిన పౌష్టిక ఆహారా పదార్థాలు అందించడం జరిగింది కష్టాల్లో ఉన్న యువతికి తోడ్పాటు అందించడంలో యువకులు చేసిన సహాయానికి పెద్దలు ప్రశంసలు కురిపించారు ఈ కార్యక్రమం లో కొనాల మేషక్ రాజు పాలపర్తి రాజ కుమార్ నల్లగంగుల అహరోను దరిసే జేవియర్ యంగల నాగబాబు వాసుపల్లి మోహన్ రావు. వాసుపల్లి కుమార్ బాబు పాగోలు జ్యోజి బాబు చిలకపాటి గిద్యోను గొల్ల వంశీ దోనె సుధీర్ మద్దాల శాంత కుమార్ పాక యోహాను పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కిరణ్ కుమార్ ముదలక్కర్ బాధ్యతల స్వీకరణ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం లీగల్ ఇటీవల జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 30ఓట్ల మెజారిటీతో గెలుపొందిన పాల్వంచ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కిరణ్ కుమార్ ముదలక్కర్ బుధవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు ఎన్నికల అధికారి పలివెల గణేష్ బాబు నుండి భాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులకు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరిని సమన్వయం చేసుకుంటూ,న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రణాళిక బద్దంగా పనిచేస్తానని,నూతన జిల్లా కోర్ట్ భవన నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన బార్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. 2026-27 సంవత్సరానికి అధ్యక్షుడిగా,ప్యానెల్ లో గెలుపొందిన వివిధ హోదాల్లోని సభ్యులు తమ పదవులకు వన్నె తెచ్చేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు. కిరణ్ కుమార్ తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు కాటూరి సంజీవ్ రావు,శషాజన్ పర్వీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గడిపెల్లి మహేష్,సంయుక్త కార్యదర్శి గడదాస్ నాగరాజు,గ్రంథాలయ కార్యదర్శి దొడ్డ ప్రసాద్,కోశాధికారిగా గుళ్ళ సంధ్యరాణి క్రీడలు మరియు సంస్కృతిక విభాగం కార్యదర్శులుగా బానోత్ దేవదాస్,నకిరికంటి ఉమా,మహిళ ప్రతినిధిగా నిమ్మలూరి ఉషారాణి లు నియామకపాత్రలు స్వీకరించారు. మొత్తం 10 స్థానాలకు ఎన్నికలు జరగ్గా కిరణ్ కుమార్ ప్యానెల్ నుండి పోటీచేసిన 9 మంది గెలుపొందారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జీ.వి.కే మనోహర్,బాబురావు,ఉటుకురి పురుషోత్తం ,పలివేల సాంబశివరావు,ఆర్. విజయ్ కుమార్,లక్కినేని సత్యనారాయణ,రమేష్ కుమార్ మక్కడ్,గాజుల రామ్మూర్తి,అనుబ్రోలు రాంప్రసాద్,భాగం మాధవరావు తదితరులు పాల్గొన్నారు

## కూకట్ పల్లి లో ఘనంగా శ్రీ మహాలక్ష్మి దేవి యాగం...

**ఆలయ కమిటీ ఛైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతుల సౌజన్యంతో మహా యాగం...**





**కూకట్ పల్లి, ఏప్రిల్1(వార్తాప్రభ):** బ్రహ్మాది దేవతల మొదలు మానవుల వరకూ అందరికీ ఐశ్వర్యం, మంగళ సౌభాగ్యాలు, సిరిసంపదలు, సర్వసిద్ధులు ప్రసాదించే మాత గోవిందా హృదయేశ్వరి శ్రీ లక్ష్మీ అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, మంగళ సౌభాగ్యాలతో, ఐశ్వర్యములతో వర్ధిల్లాలనే విశ్వమంగళ సంకల్పంతో కూకట్‌పల్లి లోని శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ ఆలయ ప్రాంగణంలో శ్రీ మహాలక్ష్మి యాగ సమితి వారి ఆధ్వర్యంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతుల సౌజన్యంతో శ్రీ మహాలక్ష్మి యాగం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం పండితుల కరకములముచే ప్రవేశ బలి, లక్ష్మీనరసింహారాధన, గోపూజ లక్ష్మీనారాయణ పూజ అనంతరం శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ"మాత లక్ష్మీ దయ కటాక్షాలు ఎల్లప్పుడూ భక్తులపై కళకాలం లభించాలని, ప్రతి ఇంట లో ఐశ్వర్యం, ఆనందం, శాంతి నెలవాలని మనసారా కోరుకుంటున్నాననీ అన్నారు. సమాజంలో సానుకూలత, ధార్మికత, సేవాభావాన్ని పెంపొందించే ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయనీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యాగ సమితి సభ్యులకు, పాల్గొన్న భక్తులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మహా యాగంలో రఘు గురూజీ, జి .నాగేశ్వరావు, ఏ.హనుమంతరావు, ఏ. ఆండాలమ్మ, అశోక్ యాదవ్, గొట్టిముక్కల భాస్కరరావు, మాధవరం నాగేష్ , మహిళలు పెద్ద ఎత్తున ఈ మహా యాగంలో పాల్గొన్నారు.

## జిందగీ జీవన బలాలు!!



కష్టాల కడలిలో తోడుగా నిలిచే స్నేహితులు,
మన నవ్వుల్లో తోడై నిలిచే సంతోష బలం!
కలత చెందిన వేళ కౌగిలించుకునే బంధువులు,
మనసును సేదతీర్చే మమతల ఆప్యాయత బలం!!
చీకటి దారిలో వెలుగును చూపే గురువు,
అజ్ఞానాన్ని పారద్రోలే అక్షర జ్ఞాన బలం!
అలసిన గుండెకు అండగా నిలిచే దైవం,
ప్రతికూలతలను గెలిచేటి ప్రశాంతత బలం!!
కంటికి రెప్పలా మనల్ని కాపాడే తల్లిదండ్రులు,
త్యాగమే పునాదిగా నిలిచే అన్యోన్యత బలం!
చీకటి వెలుగుల పయనంలో తోడుండే భార్య,
కలిసి నడిచే కలల పంట.. మధుర జీవిత బలం!!
ఈ ఆరు బలాలే మనిషికి అసలైన ఆస్తులు,
కడవరకు నిలిచే మన మనుగడ శక్తులు!
వరుసలన్నీ కలిస్తేనే పరిపూర్ణమైన బ్రతుకు,
ప్రేమానురాగాలే మన ప్రయాణానికి వెలుగు!!
సంబంధాల సౌరభం వెల్లివిరియగా..
సమరస భావంతో సాగిపోదాం ముందుకు!
నమ్మకమే ఊపిరిగా, అనుబంధమే తోడుగా..
జీవన యానాన్ని సాగిద్దాం ధైర్యంగా!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# భూగర్భ గనుల భారంతో సింగరేణి కుదేలు!!

- భూగర్భ గనుల్లో పెరుగుతున్న ఉత్పత్తి వ్యయం ● ప్రొడక్షన్ కాస్ట్ వర్సెస్ సెల్లింగ్ ప్రైస్ ● ఓపెన్ కాస్ట్ లేకపోతే సింగరేణి మనుగడ కష్టమేనా? ● గని లోపలికి వెళ్లేసరికే సగం సమయం వృధా
- అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో ప్రాణ రక్షణ సవాళ్లు ● సింగరేణికి ఏకైక ఆర్థిక రక్షణ కవచం ఓపెన్ కాస్ట్
- యూనియన్లు, ప్రభుత్వం వాస్తవాలను గ్రహిస్తాయా? ● సింగరేణి బాగుంటేనే ఇళ్లకు వెలుగులు
- సమన్వయంతోనే సాధ్యమయ్యే మనుగడకు ప్రజా మద్దతు ఆవశ్యం







**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ వెలుగురేఖ, వందేళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ నేడు ఒక క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకవైపు బొగ్గు ఉత్పత్తి పెరుగుతున్నా, మరోవైపు భూగర్భ గనుల్లో వ్యయం (ప్రొడక్షన్ కాస్ట్) కట్టలు తెంచుకుంటోంది. అమ్ముతున్న ధర కంటే తీస్తున్న ఖర్చే ఎక్కువగా ఉండటంతో సంస్థ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి.

**పెరుగుతున్న వ్యయం.. తరుగుతున్న లాభం!!**సింగరేణిలో ప్రస్తుతం ఒక టన్ను బొగ్గును భూగర్భ గనుల ద్వారా తీయడానికి అయ్యే ఖర్చు, మార్కెట్‌లో ఆ బొగ్గుకు లభించే విక్రయ ధర (సెల్లింగ్ ప్రైస్) కంటే రెట్టింపు స్థాయిలో ఉంటోంది.

**కూలీల ఖర్చు**భూగర్భ గనుల్లో యాంత్రీకరణ తక్కువ, శ్రమశక్తి ఎక్కువ. వేతన ఒప్పందాలు, పెరిగిన అలవెన్సుల వల్ల ఉత్పత్తి వ్యయం భారీగా పెరిగింది.

**సాంకేతిక సవాళ్లు** భూమి పొరల్లోకి లోతుగా వెళ్లేకొద్దీ బొగ్గును వెలికితీయడం క్లిష్టతరంగా మారుతోంది.

**సమయం, భద్రత - అతిపెద్ద సవాళ్లు** భూగర్భ గనుల నిర్వహణలో ప్రధానంగా రెండు అంశాలు మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతున్నాయి.

**ప్రమాదాల ముప్పు** ఓపెన్ కాస్ట్ గనులతో పోలిస్తే భూగర్భ గనుల్లో పైకప్పు కూలడం (రూఫ్ ఫాల్), గ్యాస్ లీకేజీలు వంటి ప్రమాదాల శాతం ఎక్కువ. కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించడం అత్యంత ఖర్చుతో కూడుకున్న పని.

**ఉత్పత్తి సమయం** ఒక షిఫ్టులో కార్మికులు గని లోపలికి వెళ్లి, పని ప్రదేశానికి చేరుకోవడానికే గంటల సమయం పడుతుంది. దీనివల్ల పని గంటలు తగ్గి, అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం కష్టమవుతోంది.

ఓపెన్ కాస్ట్ గనులే ఎందుకు శరణ్యం?

సంస్థను ఆర్థికంగా నిలబెట్టాలంటే ఓపెన్ కాస్ట్ గనుల విస్తరణ అనివార్యమని గణంకాలు చెబుతున్నాయి.

**తక్కువ ఖర్చు - ఎక్కువ లాభం**ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాల సహాయంతో తక్కువ సమయంలో ఎక్కువ బొగ్గును వెలికితీయవచ్చు. ఇక్కడ టన్ను బొగ్గు ఉత్పత్తి ఖర్చు విక్రయ ధర కంటే చాలా తక్కువగా ఉంటుంది.

**నష్టాల భర్తీ** భూగర్భ గనుల్లో వస్తున్న నష్టాలను ప్రస్తుతం ఓపెన్ కాస్ట్ గనుల ద్వారా వచ్చే లాభాలతోనే సంస్థ భర్తీ చేస్తోంది. ఒక రకంగా ఓపెన్ కాస్ట్ లేకపోతే సింగరేణి ఎప్పుడో మూతపడే పరిస్థితి వచ్చేది.

**అసలు నిజం తెలుసుకుని మద్దతిస్తారా?**సింగరేణి మనుగడకు కొత్త ఓపెన్ కాస్ట్ గనులు అవసరమని మేనేజ్‌మెంట్ చెబుతుంటే, మరోవైపు పర్యావరణం, నిర్వాసితుల సమస్యలు, భూసేకరణ వంటి అంశాలు అడ్డంకిగా మారుతున్నాయి.

**ట్రేడ్ యూనియన్ల పాత్ర** భూగర్భ గనుల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయనేది యూనియన్ల వాదన. కానీ, సంస్థ ఆర్థికంగా దెబ్బతింటే అసలు ఉపాధికే ముప్పు వాటిల్లుతుందనే వాస్తవాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది.

**ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం** ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు సరైన పునరావాసం కల్పిస్తూ, పర్యావరణ హితమైన మైనింగ్ పద్ధతులపై అవగాహన కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలి.

**ప్రజల మద్దతు**బొగ్గు ఉత్పత్తి తగ్గితే పవర్ ప్లాంట్లు ఆగిపోయి రాష్ట్రమంతా అంధకారమవుతుంది. సింగరేణి లాభాల్లో ఉంటేనే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలు గ్రహించాలి. సింగరేణి కేవలం ఒక బొగ్గు గని మాత్రమే కాదు, లక్షలాది కుటుంబాల జీవనాధారం. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని వాడుకుంటూ, ఆర్థిక భారంగా మారిన భూగర్భ గనుల కంటే లాభదాయకమైన ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల వైపు అడుగులు వేయకపోతే, సంస్థ మనుగడ ప్రశ్నార్థకమే. ఈ సత్యాన్ని ట్రేడ్ యూనియన్లు, ప్రభుత్వం, ప్రజలు ఏకతాటిపై నిలబడి ఆమోదించాల్సిన సమయం ఆసన్నమైంది.

# వార్డు బాటలో సమస్యల వేట!!

- అక్కడికక్కడే పరిష్కారం ● చెత్త వేస్తే జరిమానా.. కాలువల ఆక్రమిస్తే కఠిన చర్యలు ● క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనుల పర్యవేక్షణ ● నగరాభివృద్ధిలో ప్రజల పాత్ర కీలకం ● మేయర్ మహంకాళి స్వామి





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం మేయర్ మహంకాళి స్వామి బుధవారం నగర పాలక సంస్థ 3వ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, వినాయక నగర్ తదితర ప్రాంతాల్లో 'వార్డు బాట' నిర్వహించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సౌకర్యాల కల్పన తమ బాధ్యతని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాల్సిన బాధ్యత ప్రజలదని పేర్కొంటూ, ఎవరైనా కాలువల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా డ్రైనేజీ పూడికతీత పనులను దగ్గరుండి పర్యవేక్షించడమే కాకుండా, ఫిర్యాదు అందిన వెంటనే సుమారు 10 వీధి దీపాలను పునరుద్ధరించారు. నీటి సరఫరా సమస్యలపై స్పందిస్తూ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ పనుల్లో వేగం పెంచాలని, వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. హోటల్ నిర్వాహకులు కాలువల్లో చెత్త వేస్తున్నట్లు గుర్తించిన మేయర్, వారికి తక్షణమే జరిమానాలు విధించాలని ఆదేశాలు జారీ చేశారు.

# యువత మరణాలకు బాధ్యులెవరు.... ?

- ఈత.. విద్యావ్యవస్థలో ఒక 'జీవన సాధన' కావాలి! ● ఏటా వేల సంఖ్యలో నీటిలో మునిగి యువత మృత్యువాత - ● అలుపెరగని పోరాటం చేస్తున్న కోల రవీందర్ ముదిరాజ్. ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విద్యాశాఖకు విజ్ఞప్తి - ఈత నేర్చుకుంటే 'గ్రేస్ మార్కులు' ఇవ్వాలి. ● పాఠశాలల్లో థియరీ.. ఇంట్లో ప్రాక్టికల్స్: తల్లిదండ్రులు, ప్రభుత్వం మేల్కొనాలి.

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1, (వార్తాప్రభ)** : నిత్యం ఎక్కడో ఒకచోట సరదాల కోసం చెరువులు, కుంటలకు వెళ్లి యువకులు విగతజీవులుగా మారుతున్న ఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయి. ఈ మరణాలకు బాధ్యులు విద్యాశాఖనా? తల్లిదండ్రులా? లేక ప్రజాప్రతినిధులా? అని సామాజికవేత్త, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ప్రశ్నిస్తున్నారు. గత 25 ఏళ్లుగా ఈ అంశంపై ఆయన ప్రభుత్వాలకు గట్టి విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఈత అనేది కేవలం ఆట కాదు.. ప్రాణరక్షణ కవచం!** ఈత వచ్చిన వాడు నీటిపై తేలుతూ ప్రాణాలు కాపాడుకుంటాడు, రానివాడు భయంతో నీళ్లు తాగి మునిగిపోతాడు. మునిగిపోతున్న వారిని ఎలా కాపాడాలో కూడా విద్యార్థులకు అవగాహన ఉండాలి. "మునిగిపోయే వాడిని నేరుగా పట్టుకుంటే ఇద్దరూ చనిపోయే ప్రమాదం ఉంది. జుట్టు, నడుము దారం లేదా ఒక తాడు, చీర, చున్నీ వంటివి అందించి లాగాలి" అని రవీందర్ ముదిరాజ్ శాస్త్రీయంగా వివరిస్తున్నారు.

**ప్రభుత్వానికి డిమాండ్లు:** 1. పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చాలి : ఈతను ఒక సాధనగా, పొడుపు కథల రూపంలో విద్యార్థులకు బోధించాలి. 2. ప్రోత్సాహక మార్కులు : ఈత నేర్చుకున్న విద్యార్థులకు విద్యాశాఖ





ద్వారా 2 మార్కులు గ్రేస్ మార్కులుగా ఇవ్వాలి. 3. ఉమ్మడి బాధ్యత : పాఠశాలలు థియరీ చెబితే, తల్లిదండ్రులు ప్రాక్టికల్స్‌గా ఈత నేర్పించాలి. దేశవ్యాప్తంగా ఏటా 40 నుండి 50 వేల మంది, రాష్ట్రంలో వేల సంఖ్యలో యువత చనిపోతున్నా పాలకులు స్పందించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని సీరియస్‌గా

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థుని అరెస్ట్

**1.5 లక్షల విలువైన 31 కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ల స్వాధీనం**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 1 (వార్తాప్రభ):**మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థుడిని పోలీసులు అరెస్ట్ చేసి రూ.1.5 లక్షల విలువైన 31 కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ సీఐ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటకు చెందిన సందీప్‌కుమార్ రెడ్డి (24),బాచుపల్లి సాయినగర్ నివాసి, ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి రాత్రి వేళల్లో హోటళ్లు,హాస్టళ్లను లక్ష్యంగా చేసుకొని గ్యాస్ సిలిండర్లు,ఇతర విలువైన వస్తువులను దొంగిలించి వాటిని విక్రయించి వచ్చిన డబ్బును బెట్టింగ్‌లో ఖర్చు చేస్తున్నాడు. విచారణలో భాగంగా సీసీటీవీ ఫుటేజ్ సేకరించి ఎంఎస్‌సీడీ ఫేస్ రికగ్నిషన్ సాయంతో కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన పాత కేసుతో పోల్చి నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్, బాచుపల్లి, ఎస్.ఆర్.నగర్, కేపీహెచ్‌బీ,కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లలో నమోదైన పలు కేసుల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు తేలింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలు తమ ఇళ్లను భద్రంగా తాళాలు వేసుకోవాలని,హోటల్, హాస్టల్ నిర్వాహకులు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారంలో కృషి చేసిన మాదాపూర్ క్రైమ్ టీంను ఉన్నతాధికారులు అభినందించారు.

వార్తా ప్రభ

## హైదరాబాద్

# యూజీడీ పనుల్లో భారీ గోల్‌మాల్!!

- విజిలెన్స్ విచారణకు సీపీఐ నేత సూర్య డిమాండ్
- 13.70 కోట్ల నిధుల దారిమళ్లింపుపై ఫిర్యాదు
- నాసిరకం పనులు.. కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి
- బిల్లులు చెల్లిస్తే ఊరుకోం - ఏసీబీకి వెళ్తామని హెచ్చరిక




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్స్ కింద కేటాయించిన రూ. 13.70 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో భారీ అవినీతి జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సిపిఐ ఫ్లోర్ లీడర్, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో ఆయన ఫిర్యాదు చేస్తూ, అధికారులు, కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి కేవలం 0.5 నుంచి 1.5 శాతం లెస్ టెండర్లతో పనులు దక్కించుకొని ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని ఆరోపించారు. నిబంధనల ప్రకారం కార్మికుల జీతభత్యాలకు వాడాల్సిన నిధులను కమిషన్ల కక్కుర్తితో యూజీడీ పనులకు మళ్లించారని, వర్క్ ఆర్డర్ ప్రకారం ఆర్‌సీసీ పైపులు వాడాల్సి ఉండగా నాసిరకం మట్టి పైపులతో పనులు చేశారని విమర్శించారు. విచారణ పూర్తయ్యే వరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించవద్దని, ఒకవేళ నిధులు విడుదల చేస్తే న్యాయపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, త్వరలోనే ఏసీబీ, గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యత లేని పనులు చేపట్టిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవినీతికి సహకరించిన ఇంజనీరింగ్ అధికారులపై శాఖాపరమైన విచారణ జరపాలని ఈ సందర్భంగా సూర్య విజ్ఞప్తి చేశారు.

## అసెంబ్లీలో ప్రతిధ్వనించిన ఉద్యమకారుల గొంతుక: విజయశాంతి ధ్వజం!

**ఉద్యమకారుల వల్లే మనం అసెంబ్లీలో ఉన్నాం - వారిని మరవద్దు.**
**పెన్షన్, ఇంటి స్థలం, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్.**
**జిహెచ్ఎంసి ఎన్నికల్లో అమరవీరుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలి - ఉద్యమ సంఘాల కోరిక.**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1, (వార్తాప్రభ)** : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమ కారుల సంక్షేమంపై శాసనసభ వేదికగా ఎమ్మెల్సీ విజయ శాంతి ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం జరిగిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ.. "ఉద్యమ కారుల త్యాగాల పునాదులపైనే మనం ఈరోజు అసెంబ్లీలో కూర్చుని తెలంగాణ గురించి చర్చిస్తున్నాం. వారిని విస్మరించడం తగదు" అని స్పష్టం చేశారు.

**రాములమ్మ డిమాండ్లు - ఉద్యమకారుల ఆశలు** విజయశాంతి ప్రధానంగా నాలుగు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు: 1. ఆర్థిక భరోసా : అర్హులైన ఉద్యమకారులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి. 2. నివాసం : ఇల్లు లేని ఉద్యమకారులకు తక్షణమే ఇంటి స్థలాలు కేటాయించాలి. 3. ఉపాధి : ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యమకారులకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉండాలి. 4. రాజకీయ భాగస్వామ్యం : చట్టసభల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరికి రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి.

**రాజకీయ రిజర్వేషన్లపై ఉద్యమకారుల స్పందన** ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ఉద్యమకారులకు రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వలేదని, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో గానీ, మండల, జిల్లా స్థాయి ఎన్నికల్లో గానీ అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక మరియు ఇతర సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రాణాలు కోల్పోయిన బిడ్డల తల్లిదండ్రులకు లేదా వారి కుటుంబ సభ్యులకు పోటీ చేసే అవకాశం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మీసేవ కేంద్రాల సర్వీసు ధరల పెంపు

**హైదరాబాద్, ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి )**తెలంగాణలో మీసేవ కేంద్రాల్లో సర్వీసు ధరలను పెంచారు. అన్ని సర్వీసులపై సుమారు 50 శాతం ధరలు పెంచారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆదాయ, కుల, స్థానికత వంటి సర్టిఫికెట్ల జారీకి రుసుం రూ.80 చేశారు. జనన ధ్రువీకరణ పత్రం రుసుం రూ.62 చేశారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం- మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోనీ 63 లక్షల మంది పేద ప్రజలకు 35 వేల కోట్ల రూపాయల మేరకు పింఛన్లు పంపిణీ చేసి ఏ ఒక్కరూ పస్తులు ఉండకుండా ఆదుకుంటుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.బుధవారం రాష్ట్ర మంత్రి నగరంలోని 26 వ డివిజన్ జవహర్ పేట టెక్కీ లో పర్యటించి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.డివిజన్లోని ప్రజలతో మంత్రి మమేకమై వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో నడవలేని స్థితిలో ఉన్న ఎండి ముక్తియార్ను (68) మంత్రి పరామర్శించగా తనకు పింఛను రావడంలేదని తెలియజేయగా దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కొందరు మహిళలు తమ ప్రాంతంలో ఉన్న బోరు పనిచేయక నీటికి ఇబ్బందిగా ఉందని మంత్రి దృష్టికి తీసుకుని రాగా వెంటనే మంత్రి స్పందిస్తూ బోరును బాగు చేయించాలని మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు.మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా 63 లక్షల మంది పేద ప్రజలకు పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు. కృష్ణాజిల్లాలో 2.30 లక్షల మందికి, మచిలీపట్నం నియోజకవర్గంలో 30 వేల మంది పేద



ప్రజలకు పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఆ ప్రకారం సంవత్సరానికి రాష్ట్రంలో 35 వేల కోట్ల రూపాయలు కేవలం పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నామన్నారు. పింఛన్లు పంపిణీ చేస్తుంటే లబ్ధిదారుల కళ్ళల్లో ఎంతో ఆనందం కనిపిస్తుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీని క్రమం తప్పకుండా పింఛను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఒకటో తేదీన సెలవు దినం అయితే ఆ ముందు రోజే పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు పస్తులు ఉండరాదనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకుంటుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. పేదల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా 60 నుంచి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతోందన్నారు.దేశంలో ఏ రాష్ట్రం చూసినా కేవలం 1000 రూపాయలు లోపు మాత్రమే పింఛను ఇస్తున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా లెక్క చేయక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతతో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు.ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం క్రమం తప్పకుండా ప్రతి నెల 1వ తేదీనే పెద్ద ఎత్తున పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విద్యాసాగర్,,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు వెంకటస్వామి, సూరిబాబు, అనిల్, కాజా తదితర అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ ధర్మశాస్త్ర సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 : (వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ అయ్యప్ప స్వామి వారి పుట్టినరోజు(ఉత్తర నక్షత్రం) సందర్భంగా బుధవారం శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి నిర్వాహకులు దేవిన శ్రీను ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు వాగు సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. అలాగే శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి వారికి విన్నకోట శ్రీనివాసరావు శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ వెస్ట్ ఏసిపి దుర్గారావు, మురళీధరన్ నంబూద్రి గురు స్వామి, బెవర రాము గురు స్వామి, మాజీ కార్పొరేటర్లు మహదేవు అప్పాజీ రావు, మరుపిళ్ళ రాజేష్,అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు వేముల వెంకట్రావు, శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి వ్యవస్థాపక నిర్వాహకులు దేవిన శ్రీను, రాళ్లపూడి బోలా శంకర్, గుండు దుర్గారావు, కొసనా రమణారెడ్డి, చిత్రాడ రమేష్ ,ముగడ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు. అదే రోజు సాయంత్రం కేరళ సంప్రదాయం ప్రకారం సాయం సంధ్య దీపారాధన, పంచ హారతులు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి వారి ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. అలాగే రాత్రి స్వామివారి పవళింపు సేవ నిర్వహించారు.

## చేజర్ల లో ఏసీబీ దాడులు - పట్టుబడ్డ వీఆర్ఓ వంశీ ప్రదీప్

**దరువుపాడు రైతు గంట అంజిబాబు ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహణ**

**32000 వేలు తీసుకుంటుండగా పట్టుబడ్డ వీఆర్ఓ**






**చేజర్ల ఏప్రిల్ 01 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లాలోని చేజర్ల మండల ంలోని దరువుపాడు గ్రామపం చాయతీలో చుక్కల భూములను మార్చేందుకు ఓ రైతు గంటా అంజిబాబు శ్రీనివాసులు మరియు వారి బంధువుల నుండి సదరు వీఆర్ఓ వంశీ ప్రదీప్ కుమార్ ఆ రైతుల దగ్గర 32000 లంచం డిమాండ్ చేశారని ఫిర్యాదు మేరకు ఏసీబీ డిఎస్పి రామకృష్ణుడు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.విఆర్వో ను ఆదురుపల్లి లోని ఓ టీ స్టాల్ షాపులో వీఆర్వో ని పట్టుకున్నట్లు వారు తెలిపారు.రైతులు యొక్క చుక్కల భూముల విషయంలో నాలుగు ఫైళ్లకు సంబంధించి ఒక్కొక్క ఫైల్ కు మొదటగా 10,000 లెక్కన 40 వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తే ఆఖరికి ఫైల్ కి 8000 లెక్కన నాలుగు ఫైళ్ళకు కలిపి 32000 బేరం కుదుర్చుకొని ఇవ్వమని చెప్పాడని రైతులు తెలిపినట్లు ఏసీబీ వారు తెలిపారు.ఏసిబి డీఎస్పీ రామకృష్ణుడు తో పాటు సీఐ వెంకటేశ్వర్లు విజయకుమార్ మరియు వారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల్లో నేటితో ముగియనున్న పాలకవర్గాల పాలన

### రేపటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన ?

**అవనిగడ్డ: ఏప్రియల్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)** గ్రామ పంచాయతీల్లో నేటితో పాలకవర్గాల పాలన ముగియనుంది.2019 ఏప్రియల్ 3వ తేదీన పాలక పగ్గాలు చేపట్టిన పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం నేటితో పరిసమాప్తం కానుంది.పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో వీరి స్థానంలో గెజిటెడ్ ర్యాంకు అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి వారి చేతికి పాలనా పగ్గాలు అందించనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఈ మేరకు మండలాల వారీగా ఆయా మండలాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారుల జాబితా కలెక్టర్ కార్యాలయ వర్గాలు సేకరించినట్లు తెలుస్తోంది.ఏ మండలంలో విధులు నిర్వహిస్తున్న గజిటెడ్ ర్యాంకు అధికారులను ఆ మండలంలోని గ్రామ పంచాయతీల్లోనే ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు బొగట్టా . గతంలో ప్రత్యేక అధికారుల పాలన సమయంలో ఇదే విధంగా ఏ మండలంలో పనిచేసే అధికారులను ఆ మండలంలోని గ్రామ పంచాయతీల్లోనే ప్రత్యేక అధికారులుగా నియమించిన విషయం గుర్తుచేస్తున్నారు . నేటితో పాలకవర్గాల పదవీకాలం ముగియనుండటంతో ప్రత్యేక అధికారుల పాలనకు సంబంధించిన ఉత్తర్వుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఉచిత విద్యుత్ పథకం నేతన్నలకు భరోసా.

**మంత్రి కొల్లు రవీంద్ర.**



**మచిలీపట్నం ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్ పథకం నేతన్నల ఆర్థిక భరోసా కు ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.బుధవారం ఉదయం మంత్రి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ లతో కలిసి నగరంలోని 29వ డివిజన్ చింతగుంటపాలెంలో పర్యటించి 5 మంది చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించే ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మంత్రి స్వయంగా మగ్గం గుంతలో కూర్చుని మగ్గం నేయడం అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ధ్రువీకరణ పత్రాలు అందుకున్న వారిలో పృధ్వి వెంకటేశ్వరరావు, ఎర్ర రామలింగేశ్వర రావు, ఆకురాత సులోచన, భూసం లత, ఉమ్మటి మహేశ్వర రావు ఉన్నారు.మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఏప్రిల్ 1వ తేదీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు.చేనేత, మరమగ్గాల రంగాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించిందన్నారు.93 వేల చేనేత కార్మిక కుటుంబాలు, 11,488 మరమగ్గాల యూనిట్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 150 కోట్ల రూపాయల మేరకు ఖర్చు భరిస్తోందన్నారు. ఒక్కో చేనేత కుటుంబానికి నెలకు 780 రూపాయల మేరకు విద్యుత్ శాఖ బిల్లు కలిసి వస్తోందన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో పట్టణ ప్రాంతంలోనీ చింతగుంటపాలెం, గొడుగుపేటలలో 122 చేనేత కుటుంబాలు ఉన్నాయని, చిన్నాపురంలో మరో 160 చేనేత కుటుంబాలు ఉన్నాయన్నారు. ఆర్ టి సి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ చేనేత వృత్తినే నమ్ముకుని చాలామంది కొనసాగుతున్నారన్నారు. వారి శ్రమను గౌరవించి వారి కుటుంబాలను బలోపేతం చేసి వస్త్ర రంగాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, చేనేత శాఖ అభివృద్ధి అధికారులు రామయ్య, లోకేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు విద్యాసాగర్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు వెంకటస్వామి, సత్యనారాయణ, నారాయణ, ఖాజా తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# అమరావతికి వైసీపీ వ్యతిరేఖం అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల ముందు చెప్పాలి

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వైసీపీ నేతల విమర్శలు అర్ద రహితం**

**ఎన్ టీ ఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నేడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధాని అమరావతిపై అవస్తవాలు అసత్యాలు మాత్రమే మాట్లాడారని ఎన్ టీ ఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎన్డీఏ కుటమి ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అమరావతిలో నిర్మాణాలుకొనసాగుతున్నాయని వెల్లడించారు. ఎమ్మెల్యే గా గెలిచిన వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి, అసెంబ్లీకి రాకుండా కేవలం విలేకరుల సమావేశాలు నిర్వహించడానికి బెంగళూరు నుండి తాడేపల్లి కాలేజ్ కి రావడం జరుగుతుందన్నారు. నేడు విలేకరుల సమావేశం నిర్వహించి జగన్ కేవలం అమరావతిపై తన అక్కస్సును వెలగక్కడానికి మాత్రమే ఉందని రాష్ట్ర ప్రజానీకానికి అర్థమైందన్నారు. ప్లాన్ ఏ లో మూడు రాజధానులు అంటూ మాట్లాడి, నేడు ప్లాన్ బి అని మచిలీపట్నం, గుంటూరు, విజయవాడ అంటూ యూ టర్న్ తీసుకొని దానికి మరలా “మావిగన్” అంటూ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించడం ఏ విధంగా అర్థం చేసుకోవాలో రాష్ట్ర ప్రజలకు కూడా తెలియడం లేదన్నారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు మీడియాలో మాట్లాడుతూ తాము రాజధాని అమరావతికి వ్యతిరేఖమని, కచ్చితంగా తాము మరల అధికారంలో వస్తే, శాసన సభలో మరో కొత్త బిల్లు పెట్టి, మారుస్తామని చెప్పడంలో ఆంతర్యం ఏంటో రాష్ట్ర ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై లేనిపోని వైసీపీ నేతలు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ 25 వ స్థానంలో ఉంటే, నేడు కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా తాను నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖకు దేశంలోనే తొలి స్థానంలో నిలిపారని ఈ సందర్భంగా కొనియాడారు. పవన్ కళ్యాణ్ ముందు చూపుతోనే పంచాయతీరాజ్ శాఖకు దేశంలోనే తొలి స్థానానికి వచ్చిందని స్పష్టం చేశారు. ప్రజల్లో పవన్ కళ్యాణ్ కి వస్తున్న ఆదరణ చూడలేక రోజుకో వైసీపీ నేత విలేకరుల సమావేశం నిర్వహించి విమర్శించడానికి కూడా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అడవి తల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాలకు స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలు చేసి అభివృద్ధి పనులకి శంకుస్థాపనలు చేసి, పూర్తి చేసిన ఘనత కూడా ఆయనకే దక్కిందని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు.

# ఉచిత విద్యుత్ పథకం నేతన్నలకు భరోసా.

**రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లు.**

**జిల్లా ప్రత్యేక అధికారి చొరవతో ఊహించని రీతిలో పురోగతి.**

**నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు.**



**మచిలీపట్నం ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరపాలక సంస్థ మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో పన్నువసూలు చేసి చరిత్ర కెక్కిందని, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తీసుకున్న చొరవ వల్ల ఈ ఘనత సాధించామని నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు తెలియజేశారు. 2025 -26 మార్చి 31వ తేదీ నాటికి మునుపెన్నడూ లేని విధంగా 1,30,00,000/- రూపాయలు పన్ను వసూలు చేసి నగరపాలక సంస్థ చరిత్ర సృష్టించిందని కమిషనర్ బాపిరాజు తెలిపారు. జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల ఈ ఘనత సాధించాం అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం తాను అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు రెవెన్యూ అధికారి వెంకటేష్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి బకాయిదారుల నుండి సామరస్యంగా పన్ను వసూలు చేశా మన్నారు. నగర ప్రజల ప్రయోజనార్థం 365 రోజులు పన్ను వసూలు కేంద్రాలు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిరంతరాయంగా తెరిచి ఉంచడం జరిగిందన్నారు. దీని ఫలితమే పన్ను వసూళ్లలో రికార్డు స్థాయిలో పురోగతి సాధించిందన్నారు. 2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిమాండ్ నోటీసులు జనరేట్ చేయడంలో భాగంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు సర్వీసులు నిలిపి ఉంచడం జరుగుతుందని, ఆరవ తేదీ నుండి పన్ను వసూలు కేంద్రాలు యధావిధిగా తెరిచి ఉంటాయని బాపిరాజు తెలిపారు

## మైలవరం నియోజకవర్గంలో 40,065 మందికి రూ.17.30 కోట్ల పింఛన్లు

**ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 01(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్టీఆర్ భరోసా పథకం కింద మైలవరం నియోజకవర్గంలో 40,065 మందికి రూ.17.30 కోట్ల పింఛన్ సొమ్మును ఈ నెల పంపిణీ చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు.ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, కూటమి నేతలు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు.రెడ్డిగూడెం మండలంలో 7,074 మందికి రూ.3.04కోట్లు, మైలవరం మండలంలోని 9,408 మందికి రూ.4.06కోట్లు, విజయవాడ రూరల్ మండలంలోని 5,416 మందికి రూ.2.32 కోట్లు, జి.కొండూరు మండలంలోని 8,406 మందికి రూ.3.60 కోట్లు, ఇబ్రహీంపట్నం మండలంలోని 4,682మందికి రూ.2.01 కోట్లు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,180 మందికి రూ.2.27 కోట్లు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెంచిన సామాజిక భద్రత పింఛన్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల తరపున గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ, మండల టిడిపి అధ్యక్షులు పేదర్ల రవి, సొసైటీ అధ్యక్షులు గరికపాటి శీను, ఎండిఓ శకుంతల, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి పై కాంగ్రెస్ నాయకులు చింతామోహన్ వ్యాఖ్యలు సరికాదు

**సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ విమర్శ**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి రాయలసీమ వాసులకు అంగీకారం కాదని కాంగ్రెస్ నాయకుడు చింతా మోహన్ వ్యాఖ్యానించడాన్ని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తప్పు పట్టారు. గతంలో కాంగ్రెస్ సైతం ఆంధ్ర ప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని అంగీకరించడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు చింతా మోహన్ తమకు అమరావతి రాజధాని ఆమోదయోగ్యం కాదనడాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాణిక్యం ఠాగూర్, షర్మిల సైతం ఆ వ్యాఖ్యలు చింతా మోహన్ వ్యక్తిగతమైనవిగా పరిగణించాలని పేర్కొనడం గమనార్హమని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన చింతా మోహన్ చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని ఆకుల శ్రీనివాస్ విమర్శించారు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసినప్పుడు రాజధాని కోసం భూ సమీకరణలో తమ భూములను ఇచ్చిన అక్కడి రైతులు చేసిన త్యాగాలు ఎనలేనివని ఆకుల శ్రీనివాస్ కొనియాడారు. అటువంటి రాజధానిపై చింతా మోహన్ చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ సైతం ఖండించింది అంటే ఎంతటి అర్ధరహితమైనవో ఇట్టే అవగతమవుతుందని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## అన్న క్యాంటీన్లలో ఆరోగ్యకరమైన వాతావరణ అందిస్తున్నాం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్‌ను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ అందిస్తున్న భోజన నాణ్యత, పరిశుభ్రత, సేవల విధానాన్ని పరిశీలించి, ఎటువంటి లోపాలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.అన్న క్యాంటీన్లలో రోజువారీ పర్యవేక్షణను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని నోడల్ అధికారులకు ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు.అన్న క్యాంటీన్లో ఆహారం తీసుకోవడానికి వచ్చే ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్లో వసతులు ఎలా ఉన్నాయి? ఆహార నాణ్యత ఎలా ఉంది? సమయాపాలన జరుగుతుందా లేదా? వంటి అంశాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సంతృప్తిని వ్యక్తపరిచి ఎటువంటి ఇబ్బందులు లేవని కమిషనర్ తెలిపారు.

## శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు







**విజయవాడ పశ్చి మఏప్రిల్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పలు చోట్ల నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో మాజీ మంత్రివర్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.వాగు సెంటర్ లోని వినాయకుడి గుడి వద్ద మణికంఠ భజన బృందం ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెలంపల్లి శ్రీనివాసరావు అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అదేవిధంగా, సితార సెంటర్ లోని ఏ జి ఎస్ కన్వెన్షన్ నందు దెందులూరు సూర్యనారాయణ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు ప్రత్యేక పూజలు చేసారు అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వయంగా తన చేతులతో భక్తులకు స్వామి వారి ప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్ధిలో మరో మైలురాయి: బహదూర్‌పల్లి--దూలపల్లి ఫారెస్ట్ రోడ్డు పరిశీలన!

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెండింగ్ పనులకు మోక్షం.**
**ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా రంగంలోకి కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి.**
**రోడ్డు అభివృద్ధి పూర్తయితే వేలమంది ప్రయాణికులకు సులభతరం కానున్న రాకపోకలు.**





**కుత్బుల్లాపూర్/బహదూర్‌పల్లి, ఏప్రిల్ 1, (వార్తాప్రభ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన అడుగు పడింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న బహదూర్‌పల్లి నుంచి దూలపల్లి వరకు ఉన్న ఫారెస్ట్ రోడ్డు అభివృద్ధి పనులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజల ప్రయాణ కష్టాలు తీరుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పరుగులు** ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. దీర్ఘకాలంగా ఆగిపోయిన పనులను ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కుత్బుల్లాపూర్‌ను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.

**భారీగా తరలివచ్చిన న్యాయకులు** ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గౌరీష్, మాజీ సర్పంచ్ మైసగిరి శ్రీనివాస్, ఫిషరీస్ జిల్లా చైర్మన్ మన్నె రాజు, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి సహా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బస్తీల్లో మల్టీపర్పస్ హాళ్ల నిర్మాణం చేయండి

- జిల్లా కలెక్టర్‌కు కొలన్ హనుమంత్ రెడ్డి వినతి!
- కుత్బుల్లాపూర్ అభివృద్ధిపై కలెక్టర్‌తో కాంగ్రెస్ ఇంచార్జి కీలక భేటీ.
- బహుళార్థక సాధక భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపుపై చర్చ.
- సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలకు హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్.



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి బుధవారం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులతో పాటు, ముఖ్యంగా బస్తీలలో మల్టీపర్పస్ హాళ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరుతూ ఆయన వినతి పత్రం అందజేశారు.

**ప్రజా సమస్యలపై కలెక్టర్‌తో చర్చ** ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. బస్తీల్లో శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మల్టీపర్పస్ హాళ్ల నిర్మాణం ద్వారా ఆ సమస్య తీరుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వీటితో పాటు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

**కలెక్టర్ సానుకూల స్పందన** హనుమంత్ రెడ్డి అందజేసిన వినతిపత్రంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. బస్తీల్లో అవసరమైన చోట భవనాల నిర్మాణానికి మరియు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి తక్షణమే నివేదికలు తెప్పించుకుని, వీలైనంత త్వరగా నిధుల విడుదల మరియు పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## ఉత్పత్తి తగ్గినప్పటికీ రికార్డు డిస్పాచ్!!

- కార్మిక క్షేమమే సింగరేణి లక్ష్యం
- త్వరలో అత్యాధునిక 'క్యాత్ లాబ్'
- స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఏడాదికి వెయ్యి మందికి ఉపాధి
- వేసవి దృష్ట్యా నీటిని వృథా చేయవద్దు సి.ఎస్.ఆర్. నిధులతో ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి
- ఆర్జీ 1 జి.ఎం. లలిత్ కుమార్



పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 1 (వార్తాప్రభ ప్రతినిధి) సింగరేణి రామగుండం రీజియన్-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సంస్థ పురోగతి, కార్మికుల సంక్షేమంపై కీలక అంశాలను వెల్లడించారు. ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కంటే కొంత తక్కువగా నమోదైనప్పటికీ, వినియోగదారుల అవసరాలను గుర్తించి రికార్డు స్థాయిలో డిస్పాచ్ (రవాణా)ను అధికం చేశామని ఆయన స్పష్టం చేశారు. కార్మిక లోకానికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ధ్యేయంగా సి.ఎస్.ఆర్. నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని, దీని ద్వారా మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో, కార్మిక వాడల్లో, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, గుండె సంబంధిత వ్యాధుల చికిత్స కోసం సింగరేణి ఆసుపత్రిలో అతి త్వరలోనే అత్యాధునిక 'క్యాత్ లాబ్' సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ కార్యక్రమాలను విస్తృతం చేశామని, దీని ద్వారా ప్రతి ఏటా వెయ్యి మందికి పైగా యువతకు వివిధ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి తలెత్తకుండా గనుల్లో, కాలనీల్లో నీటిని అత్యంత పొదుపుగా వాడుకోవాలని, వృథాను అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థ కేవలం లాభాల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో కార్మికుల, స్థానికుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని జి.ఎం లలిత్ కుమార్ ఈ సమావేశంలో వివరించారు. ఈ మీడియా సమావేశంలో ?కె. చంద్రశేఖర్ -- ఎస్.ఓ టు జి.ఎం, ఆంజనేయులు - ఏ.జి.ఎం,రామ్ మోహన్ రావు - ఏ.జి.ఎం,చిలుక శ్రీనివాస్ -- ఏజెంట్, జిడికె 11 ఇంక్లైన్,ఎం. రవీందర్ రెడ్డి -- పి.ఎం, వర ప్రసాద్ - డి.జి.ఎం సివిల్,కుమార స్వామి -- డి.జి.ఎం ఎస్టేట్,గీతేందర్ సింగ్ - డి.జి.ఎం,మోహన్ రావు -- ఎఫ్. మేనేజర్,ధన లక్ష్మీ బాయి -- డి.జి.ఎం,వేణు -- ఎన్విరాన్మెంట్ ఆఫీసర్,డి. శ్రవణ్ కుమార్ -- సీనియర్ పి.ఓ.,జి. హనుమంత్ రావు -- సీనియర్ పి.ఓ. తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్ లో ప్రపంచ ఆటిజం అవేర్నెస్ కార్యక్రమాలు







కాప్రా, ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి): ప్రపంచ ఆటిజం అవేర్నెస్ - దినం సందర్భముగా కాప్రా నందు కల లిఅనురాగ్" మానసిక ప్రత్యేక మానసిక పాఠశాల ఆటిజం అవగాహన గురించి రూపొందించిన పోస్టర్ ను ఎస్.బి.ఐ.చీఫ్ మేనేజర్ సాకేత్ , చేగోడీ ప్రీతి గ్రేస్ మరియు డాక్టర్ వంసీస్ యూనివర్సల్ మల్టీస్పెషలిటీ హాస్పిటల్, ఎం. డి,డాక్టర్ వంశి ,గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో అనురాగ్ ఆటిజం పిల్లలు మరియు మంజుల ,హేమ టీచర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి.**
**యువనేత రాగం అనిరుధ్ యాదవ్ ప్రత్యేక పూజలు**





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 1 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత యాదవ్,మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్వంత ఖర్చులతో నిర్మించిన శ్రీ షిర్డీ సాయినాథ,మార్కండేయ స్వామి,సంతాన నాగదేవత ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం జరిగి 41 రోజులు పూర్తైన సందర్భంగా మండల పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శాస్త్రోక్తంగా మండల పూజ,లక్ష్మీ గణపతి నవగ్రహ స్థాపిత దేవతల మూల మంత్ర హోమాలు,ప్రధాన కలశ స్థాపన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగం అనిరుధ్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రజలందరూ తమ కుటుంబాలతో సుఖశాంతులతో జీవించాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు,యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గబ్బిలాల పేటలో.... ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు స్థలం కేటాయించండి-

**స్కూల్ నిర్మించేంతవరకు సిపిఐ పోరాటం ఆగదు.**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్.**



**జవహర్ నగర్, ఏప్రిల్ 01 :(వార్తా ప్రభ)**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని గబ్బిలాల పేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మాణం కొరకు వెంటనే స్థలం కేటాయించాలని స్కూల్ నిర్మించేంతవరకు సిపిఐ పోరాటం ఆగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమ మహేష్ డిమాండ్ చేశారు. కాప్రా మండల పరిధిలోని జవహర్ నగర్ గబ్బిలాల పేటలో కిరాయి రూములో నడుస్తున్న ఎంపీపీ ఎస్ గబ్బిలాల పేట పాఠశాలను సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ లతో కూడిన సిపిఐ బృందం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల సమస్యలను స్థానిక ప్రజలను పాఠశాల సిబ్బందిని ఆరా తీయగా పాఠశాలలో మొత్తం 126 మంది విద్యార్థులు చదువుకుంటూ ఉండగా కేవలం మూడు గదులే ఉండడం వల్ల విద్యార్థులుకు సరైన విధంగా చెప్పే పరిస్థితి లేదని సుమారు 46 మంది విద్యార్థులకు ఆధార్ కార్డులు కూడా లేవని అందువల్ల వారి పేర్లు ఆన్లైన్లో నమోదు కాకపోవడం భవిష్యత్తులో విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి వెంటనే ఆధార్ కార్డు లేని వాళ్లకు జనన ధ్రువీకరణ పత్రాలను స్థానిక రెవెన్యూ అధికారులు అందజేస్తే ఆధార్ కార్డు వస్తుందని తెలిపారు. ఈ పాఠశాలకు ప్రభుత్వం నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని ఆ స్థలంలో వెంటనే ప్రభుత్వ పాఠశాల నిర్మిస్తే బయటకు వెళ్లే విద్యార్థులు ఇక్కడే చదివే అవకాశం ఉన్నదని తెలిపారు. ఐదవ తరగతి పూర్తి చేసి దూరంగా ఉన్నటువంటి ప్రభుత్వం పాఠశాలకు పోలేని విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చదువుకునే పరిస్థితి ఉందని ఈ అంశాలను గత అసెంబ్లీ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటే సత్యం ప్రస్తావించారని అందువల్ల రెవెన్య యంత్రాంగం కదిలి ఈ పాఠశాల నిర్మాణం కోసం స్థలాన్ని వెంటనే కేటాయించాలని కోరారు. మూడు లక్షల జనాభాకు కేవలం రెండు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలే ఉండడం సిగ్గుచేటని ప్రభుత్వ విధానాల వల్ల వేలాది మంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ను అమలు చేసి జవహర్ నగర్ గబ్బిలాల పేటకు మరో ఉన్నత పాఠశాల తీసుకువచ్చి పిల్లలందరూ చదువుకునే విధంగా ప్రయత్నాలు చేయాలని పి లుపునిచ్చారు.

## గర్జించిన హిందూ వాహిని!!

- హిందూ ధర్మ రక్షణే బజరంగ్ దళ్ లక్ష్యం
- సంఘటితమైన హిందూ సమాజం
- వేలాది మందితో భక్తిశ్రద్ధల మధ్య సాగిన భారీ ర్యాలీ



పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 1 (వార్తాప్రభ ప్రతినిధి) విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక శ్రీ కోదండ రామాలయం నుండి మారుతీ నగర్ హనుమాన్ దేవాలయం వరకు వేలాది మందితో భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్, జిల్లా సంయోజక్ ముష్కే సంపత్ యాదవ్ మాట్లాడుతూ, 1984లో రామ రథయాత్ర రక్షణ కోసం ఉద్భవించిన బజరంగ్ దళ్, సేవ-సురక్ష-సంస్కార్ అనే నినాదంతో హిందూ సమాజ రక్షణే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ వంటి అరాచకాలను అడ్డుకుంటూ, దేశ వ్యతిరేక శక్తులపై రాజీలేని పోరాటం చేస్తామని, ప్రతి గ్రామం, బస్తీలో బజరంగ్ దళ్ కమిటీలను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా హిందూ సమాజాన్ని సంఘటితం చేసేందుకు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తున్నారని, మత మార్పిడులను అరికట్టడమే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రధాన చౌరస్తా, శివాజీ నగర్, లక్ష్మీ నగర్ మీదుగా సాగిన ఈ యాత్రలో వివిధ రాజకీయ పార్టీల కార్పొరేటర్లు, నాయకులు, మహిళా మూర్తులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, వేలాది మంది హిందూ యువకులు ఉత్సాహంగా పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలను దిగ్విజయం చేశారు.

## దూలం వినయ్ ఉగ్రవాది కన్నా ప్రమాదకరం ఏఎన్ బాబు

**నాకు ఇవ్వాల్సిన కోటి 20 లక్షలు అడిగినందుకే నాపై ఈ అబండాలు.**



**ముదినేపల్లి ఏప్రిల్ 1 (వార్తా ప్రభ)**ముదినేపల్లి మండలం సింగరా యపాలెం లో జనసేన నాయకుడు ఏఎన్ బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,దూలం నాగేశ్వరరావు తనయుడు దూలం వినయ్ నాకు కోటి 20 లక్షలు బాకీ ఉన్నాడు నా దగ్గర చేపల చెరువుల లీజు అగ్రిమెంట్ పేపర్లు అన్ని ఆధారాలు ఉన్నాయి.ఆ డబ్బులు అడిగినందుకే నాపై కుట్ర పన్ని చిన్నపిల్లల విక్రయాలు అంటూ కొన్ని యూట్యూబ్, పత్రికలు,ఛానల్ లతో అసత్య ఆరోపణలు ప్రచారం చేయించాడు.నేను రాజకీయంగా ఎదుగుతున్నానని, నావల్ల డిఎన్ఆర్ కు రాజకీయ భవిష్యత్తుకు ప్రమాదం ఉందని,నా ఇమేజ్ ను నా పేరు ప్రతిష్టలను దెబ్బతీయాలనే దురుద్దేశంతో దూలం వినయ్ ఈ విధంగా కుట్ర పన్నాడు.పైన భగవంతుడు అనే వాడు ఉన్నాడు నేను పది మందికి మంచి చేశాను తప్పితే ఎవరికి చెడు చేయలేదు.ఎవరెన్ని కుట్రలు,కుతంత్రాలు చేసిన చివరికి న్యాయం ధర్మం గెలుస్తుందని నేను చేసిన మంచి ఎప్పుడూ నన్ను కాపాడుతుందని ఆయన అన్నారు.డిఎన్ఆర్ రాజకీయ భవిష్యత్తు నాశనం అవ్వడానికి కారణం దూలం వినయ్ అని 2024లో డిఎన్ఆర్ 45 వేల ఓట్లు తేడాతో ఓడిపోవడానికి ప్రధాన కారణం ఆయన కొడుకు వినయ్ అని ఎప్పటికైనా డిఎన్ఆర్ రాజకీయ పతనానికి, కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమాలో లాగా వినయ్ తో డిఎన్ఆర్ కు ముప్పు ఉందని, వినయ్ ఎవరికి ఫోన్ చేసినా మామూలు ఫోన్ కాల్ మాట్లాడడని ఒక ఉగ్రవాది తరహాలో వాట్సాప్ కాల్ మాత్రమే మాట్లాడతాడని ఏఎన్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఏఎన్ బాబు అభిమానులు పాల్గొన్నారు

## (వార్త ప్రభ) కథనానికి ఎఫెక్ట్

**కోర్టు నోటీసులతో కుదేలైన కాలనీ...**
**"లీగల్" మాటపై నమ్మకం చెల్లాచెదురు**
**ఇళ్లలో నివాసం... కానీ భవిష్యత్తుపై అనిశ్చితి**


వార్తాప్రభ
వెంచర్ గా కోర్టు వివాదాల్లో ఉన్న భూమిలో భారీ నిర్మాణాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి )**సుజాతనగర్‌లో ఏర్పాటైన ఒక నివాస కాలనీ ఇప్పుడు అనిశ్చితి గూళ్లుగా మారింది. ఇటీవల కోర్టు నుంచి వచ్చిన నోటీసులు అక్కడ నివసిస్తున్న కుటుంబాల్లో కలకలం రేపాయి. ఇళ్ల నిర్మాణం పూర్తయి, కొందరు సంవత్సరాలుగా నివసిస్తున్న ఈ కాలనీ ఒక్కసారిగా వివాదంలో చిక్కుకోవడం ఆందోళనకు దారి తీసింది.

**కాలనీగా మారిన భూమి... కానీ చట్టపరమైన ముసురు** సుజాతనగర్ గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వెంచర్ అభివృద్ధి చేసిన ఈ వెంచర్‌లో ఇప్పటికే కొన్ని ఇళ్లు నిర్మాణం పూర్తయ్యాయి, మరికొన్ని ఇండ్లు, అపార్ట్మెంట్ నిర్మాణదశలో ఉంది. రోడ్లు, విద్యుత్, నీటి సదుపాయాలతో ఒక కాలనీ రూపుదిద్దుకుంది. అయితే ఇప్పుడు ఈ భూమిపై పాత వివాదం ఉందన్న విషయం బయటపడటంతో కాలనీ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారింది.

**నోటీసులు రావడంతో షాక్‌లో కుటుంబాలు** ఇళ్లలో ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న సమయంలో కోర్టు నోటీసులు అందుకోవడం కుటుంబాలను కలవరపెడుతోంది. "మేము ఇక్కడ ఇళ్లు కట్టుకుని సంవత్సరాలుగా ఉంటున్నాం... ఇప్పుడు అకస్మాత్తుగా కేసులు అంటున్నారు. మా ఇళ్ల పరిస్థితి ఏంటి?" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పత్రాలపై నమ్మకం... ఇప్పుడు సందేహం** ఇళ్లు కొనుగోలు చేసే సమయంలో చూపించిన పత్రాలపై పూర్తి విశ్వాసంతో ముందుకు వెళ్లిన కొనుగోలు దారులు, ఇప్పుడు అదే పత్రాలపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. "అన్నీ సక్రమమే" అని చెప్పిన హామీలు ఎంతవరకు నిజమో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**బ్యాంకు లోన్లు... ఇప్పుడు భారంగా మార్తాయా?**ఇళ్ల కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న కుటుంబాలు ఇప్పుడు మరింత ఇబ్బందుల్లో పడ్డాయి. ఒకవైపు ఈఎంఐ లు, మరోవైపు చట్టపరమైన అనిశ్చితి, ఇవి కలసి వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తున్నాయి.

**నిర్వాహకుల మౌనం... పెరుగుతున్న అనుమానాలు** వివాదం వెలుగులోకి వచ్చిన తర్వాత నిర్వాహకులు స్పష్టత ఇవ్వకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. బాధితుల ప్రశ్నలకు సమాధానం లేకపోవడం అనుమానాలను మరింత పెంచుతోంది.

**అధికారుల జోక్యం అవసరం** ఈ పరిస్థితిలో సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని వాస్తవ పరిస్థితిని వెల్లడించాలనే డిమాండ్ వినిపిస్తోంది. భూమి చట్టపరమైన స్థితి, అనుమతుల నిజస్వరూపం, కొనుగోలు దారుల హక్కులు, ఇవన్నీ స్పష్టత అవసరం ఉన్న అంశాలుగా మారాయి.

**ఆశలు...... అనిశ్చితి** సొంత ఇల్లు అనే కలను నెరవేర్చుకున్నామని భావించిన కుటుంబాలు, ఇప్పుడు అదే ఇళ్ల భవిష్యత్తుపై అనిశ్చితితో జీవిస్తున్నాయి."ఇది మా జీవితకాల స్వప్నం... అది ఇలా అనిశ్చితిలో పడుతుందని ఊహించలేదు" అని బాధితులు చెబుతున్నారు.

## మంద కృష్ణమాదిగ వ్యాఖ్యలను ఖండించిన గోగులపాటి కృష్ణమోహన్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1, (వార్తాప్రభ) :** దేవాలయాలలో అర్చకత్వం జెస్తున్న బ్రాహ్మణుల పట్ల మంద కృష్ణ మాదిగ ఇటీవల చేసిన వ్యాఖ్యలను శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ తీవ్రంగా ఖండించారు. సమాజంలో శాంతి, ఐక్యతకు భంగం కలిగించే విధంగా, ఏ వర్గానికైనా మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడటం సమంజసం కాదని పేర్కొన్నారు. ముఖ్యంగా సనాతన ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర పోషించిన బ్రాహ్మణులపై అవమానకర వ్యాఖ్యలు చేయడం సమాజంలో విభేదాలకు దారితీస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ల అంశంపై కూడా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ విధానం ప్రారంభంలో తాత్కాలిక చర్యగా, సుమారు 10 సంవత్సరాలపాటు మాత్రమే అమలు చేయాలనే ఉద్దేశంతో రూపొందించబడిందని గుర్తుచేశారు. అయితే, అది కాలక్రమేణా 20, 30, 40 సంవత్సరాలు దాటి, ప్రస్తుతం దాదాపు 75 సంవత్సరాలుగా కొనసాగుతుండటం పునర్విమర్శించాల్సిన అంశమని అన్నారు.డా. అంబేద్కర్ ఆశయాలను నిజంగా గౌరవించాలంటే, రిజర్వేషన్లపై నిర్మాణాత్మక చర్చ జరగాల్సిన అవసరం ఉందని, అగ్రవర్ణాలలో పేదలు చాలా మంది ఉన్నారని గోగులపాటి కృష్ణమోహన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ముందుగా రిజర్వేషన్లను దశలవారీగా తొలగించి, కులాల వారీగా కాకుండా పేదరికం, అర్హత, సామర్థ్యం, ప్రతిభ ఆధారంగా అందించే విధానాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మన భారతీయ శాస్త్ర దృష్టిలో "జన్మనా జాయతే శూద్రః" అని పేర్కొంటూ, కులం అనేది పుట్టుకతో వచ్చినది కాదని, వృత్తి ఆధారంగా ఏర్పడినదని ఆయన తెలిపారు. అదే సందర్భంలో, వృత్తుల ఆధారంగా ఏర్పడ్డవే కులాలని, అలాంటి కుల వ్యవస్థపై వ్యాఖ్యలు చేసేముందు, ఆ కులాల ఆధారంగా ఏర్పడ్డ రిజర్వేషన్లను ముందుగా తొలగించి, కులాలకతీతంగా పేదలకు ఆ రిజర్వేషన్లను అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ దిశగా మంద కృష్ణమాదిగ పోరాటం చేస్తారా అని గోగులపాటి కృష్ణమోహన్ ప్రశ్నించారు.సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత, మరియు సమాన అవకాశాలే నిజమైన అభివృద్ధికి మార్గమని, బాధ్యతాయుతంగా మాట్లాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని గోగులపాటి కృష్ణమోహన్ పేర్కొన్నారు.సమాజ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని జరిగే సానుకూల మార్పులకు తమవంతు సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

# రాబోయే ఎన్నికల ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్లు మీరే

–వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్



**విస్సన్నపేట,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో అత్యధిక శాతం పంచాయతీలో గ్రామ సర్పంచులు గా ఐదు సంవత్సరాలు సేవలందించి గురువారం పదవి విరమణ చేయుచున్న గ్రామ సర్పంచులైన మీ అందరికీ నేడు సన్మాన కార్యక్రమం మండలం తరపున నిర్వహించడం జరిగిందని తిరువూరు వైసిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్ అన్నారు. ఐదు సంవత్సరాలుగా ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ గ్రామ సర్పంచులు గా విశేష సేవలు అందించినందుకు వైసిపి పార్టీ తరపున అభినందనలు తెలియజేశారు. రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి తదితర ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్లు మీరేనని ఆయన అన్నారు. గ్రామంలోని ప్రజానీకం ప్రతి ఒక్కరూ ఈ ఐదు సంవత్సరాలలో ఆ ప్రాంత సమస్యలపై మమేకమై ఉండే పరిస్థితి వార్డు నెంబర్ తర్వాత గ్రామ సర్పంచ్ కే ఉంటుందని ప్రజలు నచ్చి మెచ్చి మిమ్ములను దీవించి గ్రామ సర్పంచ్లుగా ఎన్నుకున్నారని మీరు అందించిన సేవలే రాబోయే కాలానికి ఓటు బ్యాంకుగా తిరిగి మన పార్టీకి ఇచ్చే రిటర్న్ గిఫ్టుగా ఉంటుందని మీరు చెప్పిన నాయకునికి ఓటు వేసి గెలిపించే బాధ్యత మీ చేతిలోనే ఉంటుందన్నారు. గ్రామాలే దేశాభివృద్ధికి వెన్నెముక అని గ్రామాలు అభివృద్ధి చెందితేనే మండలాలు అభివృద్ధి చెందుతాయాని మండలాలు అభివృద్ధి చెందితేనే జిల్లాలు అభివృద్ధి చెందుతాయని తద్వారా రాష్ట్రశీ అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చంద్రుపట్ల ఎల్ టి సర్పంచ్ భూక్య బోడి సూర్య నాయక్ , చంద్రుపట్ల సర్పంచ్ బాల కొండయ్య, పుట్రెల స్వాతి, కొండ పర్వ జీ రమేష్ బాబు, తాత కుంట్ల ఇన్చార్జి సర్పంచ్ మేడ మల్లయ్య, కలగర దేశి రెడ్డి రమా శ్రీనివాసరెడ్డి దంపతులు, విస్సన్నపేట సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు తదితరులకు నల్లగట్ల స్వామి దాస్, మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, జడ్పిటిసి భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ గద్దల మల్లయ్య, వైస్ ఎంపీపీలు, రెడ్డి శ్రీనివాసరావు గాజుల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి సిరసాని ప్రకాష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి కుటుంబరావు, వార్డు మెంబర్ పిల్లి రాజేష్, గొర్రె లాజర్ నాంచారయ్య, జయకర్ జయరాజు నటరాజు రామవరపుదుర్గ, దస్తగిరి,బాండ్స్ భాషా కరీమా శీలం శ్రీను , షరీఫ్ సునీల్, ఏకే రావు తదితరులు సన్మానాల కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# ప్రజల మంచి కోసం సీఎం చంద్రబాబు గొప్ప ఆలోచనలు చేస్తున్నారు..

● 36వ వార్డులో ఆత్మీయ పలకరింపులతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**గుడివాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక 36వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన పెన్షన్లతో పాటుగా పలువురు లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే రాము ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదును పంపిణీ చేశారు. నూతన పెన్షన్ నగదు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రణాళిక ప్రకారం కొత్త పెన్షన్ల మంజూరును నిరంతర ప్రక్రియగా చేయడమే కాకుండా, వితంతు పెన్షన్లు ప్రక్రియను సులభతరం చేశారన్నారు. గొప్ప ఆలోచనలతో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచిస్తూ.. అనేక మంచి పనులు చేస్తుందన్నారు. కార్యాలయాల్లో కూర్చొని చట్టాలు చేయడం కాదు.. ప్రజల మధ్య ఉంటూ.. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మనం వారిని ఆదుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా గుడివాడ నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని పేర్కొన్నారు. గుడివాడ అభివృద్ధికి ప్రజలు



ఇస్తున్న మద్దతు చూస్తుంటే నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, టిడిపి నాయకులు పంద్రాజు సాంబశివరావు, లోయ శివాజీ, బ్రహ్మయ్య, గొర్ల శ్రీలక్ష్మి, గోరిపర్తి ప్రసాద్, సతీష్, లోయ విజయ్, జోగా బాలకృష్ణ, డి మహేశ్, వెంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చింతపాడు హైస్కూల్లో యాన్యువల్ స్పోర్ట్స్ డే సందడి









**కైకలూరు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** చింతపాడు ఉన్నత పాఠశాలలో యాన్యువల్స్ స్పోర్ట్స్ డే సందర్భంగా సంవత్సరంలో చివర పాఠశాలలో పిల్లలందరికీ ప్రోత్సాహకరంగా జరిగింది. బ్రహ్మాండంగా ఈ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా జ్యోతి ప్రజ్వలన తో (పెద్ద కాగడా తో)మొదలై జాతీయ రహదారిపై ర్యాలీ చేయడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ సభ్యులు , పెద్దలు, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు యొక్క మద్దతుతో చాలా చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకి పోటీలు నిర్వహించడం జరిగింది .ఈ పోటీలలో విద్యార్థులతో పాటు విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా ఆటల్లో పాల్గొనడం జరిగింది. 2025 న్యూ డీఎస్సీ లో పీడీగా ఎన్నిక కాబడిన కలిదిండి మండలం తాడినాడ వ్యక్తయినటు వంటి మోకా నాగరాజు చింతపాడు ఉన్నత పాఠశాలలో మొదటి గా జాయిన్ అయి ఎంతో ఓర్పుతో, నేర్పుతో పిల్లలకు ప్రతిరోజు వ్యాయామ విద్య, రకరకాలైన పోటీలు నిర్వహించడం, యోగా క్లాసులు నిర్వహించడం, పిల్లల్ని మండలస్థాయి జిల్లా స్థాయిలో కూడా ఆటల పోటీలో పాల్గొనేట్టు చేసి అవార్డులు కూడా పొందడం జరిగింది. ఈయన చింతపాడు ఉన్నత పాఠశాలకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని పలువురు పేర్కొన్నారు.ఈ విషయం లో పిల్లలు, తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం కూడా చాలా సంతోషిస్తుంది. ఈయన పనితీరు వలన పాఠశాలలో చేరికలు కూడా మెరుగయ్యాయికూడా అని అన్నారు.వారు పదివేల రూపాయలు తన సొంత డబ్బులు వెచ్చించి సుమారు 200 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చేతుల మీదుగా మెడల్స్ మరియు ట్రోఫీలు ఈరోజు అందించడం జరిగింది. పాఠశాలలో చక్కటి వాతావరణం ఏర్పడడం సుశిక్షితుడైన పీడీ ఉండడం, ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం మరియు స్థానిక వ్యక్తి అయినటువంటి ప్రధానోపాధ్యాయిని భలే భాగ్యలక్ష్మి ఈ పాఠశాలకు రావడం వలన విద్యార్థులు అందరూ కూడా చాలా చక్కగా బడికి రావడం... పాఠశాల మధ్యాహ్న భోజనం ఎంతో రుచిగా నాణ్యంగా వండుతున్నారని రాష్ట్ర ఫుడ్ కమిటీ మెంబర్ పరిశీలనకు వచ్చి భేష్ అని మెచ్చుకోవడం ఎంతో సంతోషాన్ని ప్రోత్సాహాన్నిచింది. పాఠశాలకు చేరికలు కూడా పెరుగుతున్నాయి. పాఠశాలకు శిథిల భవనాల స్థానే నూతన భవనాలు మాత్రం కొత్తగా కట్టవలసిన అవసరం ఎంతైనా ఉందినీ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పెద లింగాలలో పర్యటించిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**గుడివాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** నందివాడ మం॥ పెదలింగాల బాలుడు బాలాజీ (8) హత్య.. వృద్ధురాలు లక్ష్మీ హత్యాయత్నం కేసు విచారణలో భాగంగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు బుధవారం గ్రామంలో పర్యటించారు. కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎస్పీ, ఘటన స్థలాన్ని పరిశీలించి, దర్యాప్తు బృందాలతో మాట్లాడారు. నిందితుల ఆచూకీ కోసం మూడు బృందాలతో ప్రత్యేక గాలింపు చర్యలు చేపడుతున్నామని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో కేసును విశ్లేషిస్తున్నామని, మూడు రోజుల్లో ఓ కొలిక్కి తీసుకొస్తామని ఎస్పీ చెప్పారు. వృద్ధురాలు లక్ష్మీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని ఆయన అన్నారు. ఎస్పీ పర్యటనలో రూరల్ సీఐ సోమేశ్వరరావు, దర్యాప్తు బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ లో కార్మికుల నిరసన ప్రదర్శన




**గుడివాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక నీలామహల్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని సిపిఎం శ్రేణులు డిమాండ్ చేశాయి. బుధవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు కార్మిక సంఘాలు పిలుపునివ్వడం జరిగింది కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ ఒకటో తారీకు నుండి అమలు చేయాలని నిర్ణయించిన రోజు ఈ రోజుకి నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేయాలని తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా పట్టణంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రేపానీ కొండ, రైల్వే మోటా వర్కర్స్ యూనియన్ నాయకులు గాంధీ, పోల్ నాయుడు, కృష్ణ, నరసయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం ఉద్యోగిగా పనిచేయడం పూర్వజన్మ సుకృతం:వెంకటేశ్వర రావు



**అమలాపురం,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** దేవస్థానం ఉద్యోగ తాను పని చేయడం తన పూర్వజన్మ సుకృతం రాయమని మాజీ దేవస్థానం సంఘం అధ్యక్షులు బొక్కా వీర వెంకటేశ్వరరావు అన్నారు.అల్లవరం గ్రూపు దేవాలయాల రికార్డు అసిస్టెంట్ డివివి.సత్యనారాయణ పదవి విరమణ సభ అమలాపురం మండలం పేరూరు సత్తెమ్మ గుడి వద్ద మంగళవారం సాయంత్రం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బొక్కా వెంకటేశ్వరావు దేవాదాయ ధర్మాదాయ శాఖలో సత్యనారాయణ సేవలు కొనియాడారు. అనంతరం డివివి. సత్యనారాయణ మాట్లాడుతూ 35 ఏళ్లపాటు దేవస్థానం ఉద్యోగిగా పని చేయడం తాను చేసుకున్న పూర్వజన్మ పుణ్యఫలమని అలాగే తాను పని చేసిన కాలంలో ఉన్నత స్థాయి అధికారులు సహృదయంతో తనను మంచి మిత్రుడుగా భావించి చూసుకున్నారని అందరి ఆశీస్సులతో తన సర్వీసు పూర్తి చేసుకోవడం జరిగిందని వారికి ఎన్నటికీ రుణపడి ఉంటానని అన్నారు. అనంతరం ఆయన అభిమానులు అమలాపురం, అల్లవరం మండలం దేవస్థానం ఉద్యోగులు ఆయనకు దుశ్శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు అభినందించారు .ఈ కార్యక్రమంలో పలు దేవస్థానాలకు చెందిన ఉద్యోగులు కె. గంగాధర్, కె. కార్తిక, జె.వెంకట దుర్గా,వి వి ఎస్ ఎన్.మూర్తి, పలువురు అర్చకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లీ ఫార్మా ఉచిత యోగా వైద్య శిబిరానికి విశేష స్పందన

● ప్రజలు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ● పోషకాలు కలిగిన ఆహారం పై దృష్టి సారించాలి.

● పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి. ●ప్రతి ఒక్కరు నాణ్యమైన ఆహారం తీసుకోవాలి. ● లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి.





**అచ్యుతాపురం/విశాఖపట్నం,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ప్రజారోగ్యంపై తమ సంస్థ కృషి చేస్తుందని,పోషక విలువలతో కూడిన అహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి అన్నారు. రెండు రోజుల పాటు లీ ఫౌండేషన్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)భాగస్వామ్యంతో కార్యక్రమంలో భాగంగా అచ్యుతాపురం ప్రజల కోసం ఏపీఐఐసీ బిల్డింగ్ సమీపంలో, వద్ద ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ?ఈ శిబిరం ద్వారా సుమారు 500 మందికి పైగా ప్రజలు లబ్ధి పొందారు. **శిబిరంలో పాల్గొన్న వారికి ఈ క్రింది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు:** హ్యాండ్ గ్రిప్ స్ట్రెంత్ (చేతి పట్టు బలం) (బాడీ మాస్ ఇండెక్స్) (హీమోగ్లోబిన్) (రాండమ్ బ్లడ్ షుగర్) (రక్తపోటు) (ఎముక ఖనిజ సాంద్రత) బాడీ కాంపోజిషన్ అనాలిసిస్ (శరీర విశ్లేషణ) పరీక్షల అనంతరం, వైద్యులు మరియు పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి, అవసరమైన ఆహారపు అలవాట్లు మరియు జీవనశైలి మార్పులపై వ్యక్తిగత కౌన్సెలింగ్ అందించారు.

**పోషకాహార కిట్ల పంపిణీ:** పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఉచిత మందులతో పాటు, ఈ క్రింది వస్తువులతో కూడిన న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు: చిరుధాన్యాల పిండి, బెల్లం పౌడర్, న్యూట్రిబార్స్, మిల్లెట్ కుకీస్ మరియు మిల్లెట్ చిప్స్. నొప్పుల ఉపశమనం కోసం 'స్మూత్‌వాక్' ఆయింట్‌మెంట్ మరియు రోల్-ఆన్. మల్టీవిటమిన్ టాబ్లెట్లు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు విచ్చేశారు, లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ? ఆళ్ళ లీలా రాణి మాట్లాడుతూ రోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. సరోజిని మరియు జయలక్ష్మి (క్యాంప్ కోఆర్డినేటర్లు) లీ ఫార్మా హెచ్ఆర్ విభాగం: ఉష , నరేష్ , చంటి , తారక్ . డాక్టర్ రాజారామ్ మాధురి మరియు క్రాంతి (పోషకాహార నిపుణులు) భాగ్యలత (జిఎన్ఎం) లీ ఫార్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జేఎన్టీయూకే 12వ స్నాతకోత్సవం

● గవర్నర్ చేత 36 వేల మందికి పైగా డిగ్రీలు ప్రధానం ● జేఎన్టీయుకె వీసీ ప్రసాద్ వెల్లడి



**కాకినాడ, ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** కాకినాడలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూకే) 12వ స్నాతకోత్సవం గురువారం కళాశాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ స్నాతకోత్సవంలో సుమారు 36వేల 309 మంది 2024- 25లో ఉత్తీర్ణులైన వారికి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేత పట్టాలను అందిస్తున్నట్లు జెఎఎన్టీయుకె విసి సిఎస్ఆర్కె ప్రసాద్ తెలిపారు. బుధవారం విసి ప్రసాద్ తన చాంబర్లో విలేకరులతో సమావేశం నిర్వహించి స్నాతకోత్సవ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జేఎన్టీయూ 1946లో ఇంజనీరింగ్ కాలేజీగా ప్రారంభమైందని 2008లో విశ్వవిద్యాలయం హోదా స్థాయికి చేరిందన్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరై డిగ్రీలు ప్రధానం చేస్తున్నారని చెప్పారు అలాగే జేఎన్టీయూ అందించే గౌరవ డాక్టరేట్ శాంతాబయోటిక్ అధినేత కెఐ వర ప్రసాద్ రెడ్డికి అందించనున్నట్లు తెలిపారు. 1965 - 70లలో జెఎన్టియులో చదివారని హెపటైటిస్-బికి వ్యాక్సిన్ కనుగొన్నట్లు తెలిపారు. 2005లో భారత ప్రభుత్వం వరప్రసాద్ రెడ్డికి పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందించిందని పేర్కొన్నారు. నకిలీ ధ్రువపత్రాల నిర్మూలన కోసం ఎన్ఏడి పద్ధతిలో తయారు చేస్తున్నామని 4వేల మంది విద్యార్థులకు గవర్నర్ బటన్ నొక్కడంతో ఆన్లైన్లో చేరతాయని చెప్పారు. ఇంకా కళాశాలలో నూతన కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ స్నాతకోత్సవం విద్యార్థులకు ఒక పండుగ లాంటిదని దీనికి అందరూ హాజరు కావాలని వీసీ ప్రసాద్ కోరారు. ఉత్తీర్ణులైన 93 శాతంలో కేవలం 7 శాతం మంది మాత్రమే పీజీలు చేస్తున్నారని ఇది చాలా తక్కువ అని వీసీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రెక్టార్ పి సుబ్బారావు, రిజిస్టర్ ఆర్ శ్రీనివాసరావు, విసి ఓఎస్డి డి కోటేశ్వరరావు, డైరెక్టర్ ఎంహెచ్ఎం కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ స్వామి తిరుక్కళ్యాణ ఉత్సవాలు



**గుడివాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** రెండవ భద్రాద్రిగా పేరు గాంచిన కృష్ణాజిల్లా, గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామములోని గోదాపురం నందు వేంచేసియున్న శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానము లో ఈనెల 25.3.26 నుండి ది.31.3.26 వరకు శ్రీ సీతారామ స్వామి తిరుక్కళ్యాణ ఉత్సవాలు ఘనంగా జరిగాయని కార్యనిర్వహణాధికారి గొరిపర్తి నాగమౌనిక తెలియజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగగా ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు వెనిగండ్ల రాము పాల్గొన్నారని పేర్కొన్నారు. 27వ తేదీ శుక్రవారం మం॥ 12-30 ని॥లకు శ్రీ స్వామి వారి కళ్యాణము అదే విధంగా దేవాలయ ప్రాంగణములో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్సవ కమిటి, భక్తుల సహాయ సహకారములతో అన్న సమారాధన నిర్వహించారు. అలాగే 29వ తేది ఆదివారం రాత్రి గం॥ 11-00 ని॥లకు రథోత్సవము.. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ది 25వ తేది గురువారం రాత్రి 9-00 గ॥లకు బాలనాగమ్మ నాటకం, ది 27వ తేది శుక్రవారం రాత్రి 9-00 గ॥లకు దేవనర్తకి నాటకం, ది 28వ తేది శనివారం రాత్రి 9-00 గ॥లకు సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటకం లను ప్రదర్శించారు. పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి శ్రీ స్వామి వారిని సేవించి, తీర్థప్రసాదములు స్వీకరించారు.

# విద్యార్థులకోసం సరికొత్త హంగులతో నూతన ఆడిటోరియం ప్రారంభం





**గుంటూరు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల (స్వయం ప్రతిపత్తి ) లో విద్యార్థుల అభివృద్ధి కోసం కళాశాల యాజమాన్యం అన్ని రకాల టెక్నాలజీతో సరికొత్త ఆడిటోరియం (శ్రీ శారదా కళా వేదిక)ని ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం తెలిపారు. కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్ ప్రారంభించారు.వీరు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిన కళాశాల లో నేటి కాలానికి అనుగుణంగా ఎయిర్ కండిషన్,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సెమినార్స్,వర్క్ షాప్స్, కాన్ఫిరెన్స్, విద్యార్థుల అభివృద్ధి పరంగా నిర్వహించుకునే విదంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా అన్ని సౌకర్యాలతో ఆడిటోరియం ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు ఇటువంటి అవకాశాలను వినియోగించుకుని అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.కె వి బ్రహ్మం మాట్లాడుతూ విద్యాసేవల కొఱకు ఏర్పడిన కళాశాల 54 సంవత్సరాలు ఎంతో మంది విద్యార్థులకు విద్యాదానం చేసి గొప్ప గొప్ప స్థితిలో నిలిచే విధంగా చేసిన కళాశాల టి జె పి యస్ కళాశాలని, కళాశాల లో ఉన్నటువంటి సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకుని జీవితాలలో ఉన్నతమైన స్థాయికి వెళ్లాలని చెప్పారు. కార్యక్రమం లో కళాశాల ట్రెజరర్ కృష్ణానంద్, వాసవి విద్యానిధి కమిటీ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి నారాయణ మూర్తి, ఉప్పుటూరి రవి కుమార్, పోలిశెట్టి నాగసుందరం, మాజేటి వి ఆర్ కె ముత్యాలు, కె యం యస్ గుప్త, తెల్లాకుల శ్రీనివాస బాబు, తెల్లాకుల రవి కుమార్, తెల్లాకుల కోటేశ్వరరావు, తెల్లాకుల మోహన్ రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి, పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి మరియు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి మూల్యాంకన విధుల నుండి మినహాయింపు ఇవ్వండి

-డి.పి.ఆర్.టి.యు.రాష్ట్ర అధ్యక్షులు డా.డి.శ్రీను



**విజయవాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు గర్భిణీ స్త్రీలకు పసిబిడ్డలు తల్లులకు దివ్యాంగు లైన వారికి అరవై యేళ్ళు పైబడిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఎస్ఎస్సి మూల్యాంకనవిధుల నుండి ముందు గానే మినహాయింపు ఇవ్వాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను ఆధ్వర్యం లో సంఘ నాయకులు నేడు మచిలీపట్నం లో కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు ని కలిసి వినతి పత్రం అందజేశారు. కొన్ని సందర్భాల్లో వారికి విధులు కేటాయించడం వలన సుదీర్ఘ ప్రాంతాల నుండి ప్రయాణించి జిల్లా కేంద్రాలు చేరుకోవడం తదుపరి సాయంత్రానికి విధులు నుండి మినహాయింపు ఇవ్వడం ఇబ్బందికరంగా ఉంటుందని కావున అటువంటి వారికి ముందు గానే మినహాయింపు ఇవ్వాలని కూడా కోరారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి సానుకూలంగా స్పందిస్తూ సదరు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పి ఆర్ టి యు నాయకులు జీవీఎస్ పెరుమాళ్ళు, నున్న రాంబాబు, డి సత్యనారాయణ, టి సుబ్బయ్య, పులిగడ్డ, వెంకటేశ్వరరావు, బొప్పన విజయలక్ష్మి, సాయిబాబు, తోట్లవల్లూరు, శ్రీనివాస్, నిరంజన్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**గుడివాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో విశ్వభారతి స్కూల్స్, గుడివాడ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించగా కెమిస్ట్రీ భోదనకు ఎం.ఎస్సీ. కెమిస్ట్రీ విద్యార్థులు 9 మంది మరియు పరిపాలనా విభాగంలో పని చేయుటకు ఎం.బి.ఎ. నుంచి 10 మంది విద్యార్థులు మొత్తం 19 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ప్లేస్ మెంట్ ఆఫీసర్ వి. నాగేంద్ర కుమార్, ఎం.ఎస్సీ. కెమిస్ట్రీ డిపార్టుమెంటు విభాగాధిపతి కె. సుభాషిణి మరియు ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్ ఎం.బి.సువర్చల విద్యార్థిని, విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ అందజేసి అభినందనలు తెలియజేసారు.

# గానుగపాడు లో జాతీయ ఉపాధి హామీ నూతన పనులు ప్రారంభం



**తిరువూరు, గానుగపాడు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం గానుగపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా ఈ సంవత్సరం నూతన పనులను ప్రారంభించారు వంద రోజుల జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని ప్రజలకు ఉపాధి దొరుకుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి వెంకటరెడ్డి (అబ్బాయి) మాజీ గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి యూత్ లీడర్ కొత్తపల్లి వెంకట్, ఎస్సి సెల్ అధ్యక్షులు కోట జమలయ్య, టీడీపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి సత్యం, మాచర్ల రమేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ మేకల అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందిగామ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక ఆర్టిసి బస్టాండ్ సెంటర్లో మానవసేవే మాధవసేవ అయ్యప్ప సేవా సంఘం మరియు కొప్పు రమేష్ గురు స్వామి పీఠం వారి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో గొప్ప సేవ అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, సేవాభావంతో ముందుకు వస్తున్న సంఘ సభ్యులను అభినందించారు. ప్రయాణికులు, కార్మికులు మరియు సాధారణ ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ వార్డు కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అయ్యప్ప సేవా సంఘం సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలు రాష్ట్రానికి చేటు - ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** రాజధాని విషయంలో మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలు రాష్ట్రానికి చేటు చేసే విధంగా ఉన్నాయని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు అన్నారు. బుధవారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎం చంద్రబాబు ఉన్నప్పుడు అమరావతి రాజధాని గా చేయాలని నిర్ణయించారని గుర్తు చేసారు. తర్వాత జగన్ ప్రభుత్వం రాష్ట్రానికి మూడు రాజధానులు ఉండాలని చెప్పారని అన్నారు. తిరిగి 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజధానిగా అమరావతి కొనసాగించాలని అసెంబ్లీ లో తీర్మానం చేశారని తెలిపారు. ఈ విషయం లో కూటమి ప్రభుత్వం లో అన్ని పార్టీలు అభిప్రాయం చంద్రబాబు తీసుకున్నారని చెప్పారు. అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ లో ఉన్నప్పుడు, జగన్ ప్రెస్ మీట్ పెట్టి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆయనకు సొంత రాష్ట్రం అభివృద్ధి చెందటం ఇష్టం లేనట్లు గా ఉందని అన్నారు. ఓ పక్క ఆయన ఆస్తులు ఉన్న కర్ణాటక ఎంతో అభివృద్ధి చెందుతుంటే లేనిపోని విమర్శలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కి ఆటంకం గా మారారని అన్నారు. కూటమి ప్రభుత్వం హయం లో రాష్ట్రానికి గూగుల్, స్టీల్ ప్లాంట్ వంటి పెద్ద ప్రాజెక్టులు తో పాటు మరో 1000 పరిశ్రమలు ఏర్పాటుకు సంబంధించి పనులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. జగన్ కు పార్టీ నేతలు, కార్యకర్తలు అభిప్రాయం తీసుకునే



అలవాటు లేదని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా మచిలీ పట్నం, విజయవాడ, గుంటూరు మధ్యలో పోర్ట్ సిటీ ఏర్పాటు చేసి, దానిని రాజధాని చేయాలని కొత్త పల్లవి అందుకున్నారని అన్నారు. రాష్ట్రం పై అంత మమకారం ఉంటే అసెంబ్లీ లో రాజధాని పై చర్చ జరుగుతున్నప్పుడు.,సమావేశాలకు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. మన రాష్ట్రం 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చి దిద్దాలని ఓ వైపు సీఎం చంద్రబాబు కృషి చేస్తుంటే , జగన్ లేని పోనీ విమర్శలు చేస్తున్నారని చెప్పారు. అటువంటి విధానాలను జగన్ మానుకోవాలని హితవు పలికారు. సమావేశం లో టీడీపీ కాకినాడ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్ పాల్గొన్నారు

# అందరి సహకారంతో పొందుగల గ్రామాన్ని జాతీయస్థాయిలో నిలబెట్టగలిగాము

- ఐదేళ్ల పదవి కాలంలో సహకరించిన పంచాయితీ పాలకవర్గానికి ధన్యవాదాలు
- సర్పంచ్ గుగులోతు కోటమ్మ






**మైలవరం,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** అందరి సహకారంతో పొందుగల గ్రామాన్ని జాతీయస్థాయిలో నిలబెట్టగలిగామని, గడచిన ఐదేళ్ల పదవి కాలంలో సహకరించిన గ్రామ పంచాయితీ పాలకవర్గానికి, గ్రామపెద్దలకు, ప్రజలకు పొందుగల గ్రామ సర్పంచ్, జాతీయ అవార్డు గ్రహీత గుగులోతు కోటమ్మ ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పొందుగల గ్రామ సర్పంచ్ గా ఐదేళ్ల పాటు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అయిన పాలకవర్గ సభ్యులకు, అన్ని శాఖల అధికారులకు,గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది,ఎంజిఎన్ఆర్ఇజిఎస్, విద్య, గ్రామ సచివాలయం సిబ్బంది తదితర అన్ని శాఖల సిబ్బందికి అలాగే గ్రామపంచాయతీ శానిటేషన్ తదితర వర్కర్స్ అందరికీ పేరుపేరు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో వీరందరి సహకారాలతోనే గ్రామాన్ని అభివృద్ధి చేయగలి గామని సర్పంచ్ కోటమ్మ వెల్లడించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ ప్రత్యేకంగా మన గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చగలిగామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో మంచి అభివృద్ధి పనులు చేయాలంటే రాబోయే నాయకులు కూడా సహాయ సహకారాలు అందించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ గా పదవీకాలం ముగిసిన సందర్భంగా అందరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా పదిమంది వార్డ్ మెంబర్ల పదవీ విరమణ కార్యక్రమం



**నూజివీడు,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా, నూజివీడు నియోజకవర్గంలోని జంగంగూడెం గ్రామంలో రేపటితో సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల పదవీకాలం పూర్తికానున నేపథ్యంలో ఈరోజు నితిన్ గార్డెన్స్ లో గ్రామ సర్పంచ్ పొట్లూరి అంజలి అశోక్ మరియు పదిమంది వార్డ్ మెంబర్ల పదవీ విరమణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత సర్పంచ్ దంపతులు పదిమంది వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామస్తులు మరియు పలువురు నాయకులు సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ ఐదు సంవత్సరాలు వార్డు మెంబర్లతో కలిసి సర్పంచ్గా పదవి బాధ్యతలు చేపట్టి గ్రామ ప్రజలకు సేవ చేయటం ఎంతో బాధ్యతగా భావించారని ఎవరికి ఏ ఆపద వచ్చినా ఏ ఇబ్బంది వచ్చినా ఏ సమస్య వచ్చినా మీకు నేనున్నానంటూ న్యాయం చేసే వారిని చక్కగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఉండేవారని సర్పంచ్ పొట్లూరి అంజని అశోక్ దంపతులను గ్రామస్తులు కొనియాడారు. గ్రామంలో అభివృద్ధి పనులలో ప్రతి ఒక్కరు సంప్రదిస్తూ ముందుకు వెళ్లే వారిని ఎవరికి ఏ నొప్పి తగలకుండా చక్కగా సమస్య పరిష్కరించే వారిని గ్రామస్తులు తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలోని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు యనమదల వాసు,గద్దె రఘు మరియు టిడిపి ముఖ్య నాయకులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాపా శ్రీనివాసరావు,కూటమి నాయకులు కార్యకర్తలు మరియు మంత్రి కార్యాలయ సిబ్బంది మరియు నూజివీడు మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన నాయకులు జంగంగూడెం సర్పంచ్ దంపతులు చేసిన సేవలను కొనియాడి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం 2000 మందికి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది సర్పంచ్ దంపతులను సన్మానించి పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వల్లభనేని సుబ్బారావు సర్పంచ్ దంపతులను మరియు వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించి సత్కరించారు.

# అందరి కోసం శ్రమిస్తా

- నందిగామ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు షేక్ కరీముల్లా
- నూతన కమిటీకి బాధ్యతలు అప్పగించిన ఎలక్షన్ ఆఫీసర్ శర్మ



**నందిగామ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** గత నెల 30వ తేదీన జరిగిన నందిగామ బార్ అసోసియేషన్ ఎన్నికలలో తనకు ఘన విజయాన్ని అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, బార్ అసోసియేషన్ సభ్యులందరికీ ప్రతి సందర్భంలోనూ ముందు ఒడి వారి సంక్షేమం,అభివృద్ధి కొరకై శ్రమిస్తానని నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర వక్ బోర్డు లీగల్ షేక్ కరీముల్లా తెలిపారు. బుధవారం న్యాయస్థానాల ప్రాంగణంలో గల అసోసియేషన్ సమావేశ మందిరంలో బార్ ఎన్నికలకు ఎలక్షన్ అధికారిగా వ్యవహరించిన టీవీఎస్ శర్మ,ఎలక్షన్ ఆఫీసర్ వేల్పుల ప్రభాకర్ రావులు షేక్ కరీముల్లా అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన బార్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ బాధ్యతలు స్వీకరించవలసిందిగా కోరారు. కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు బిషేక్ కరిముల్లా, ఉపాధ్యక్షులు చాపల శివరామకృష్ణ,ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి రామారావు, సంయుక్త కార్యదర్శి బలుసు పాటి సురేష్,లైబ్రేరియన్ జెట్టి కృష్ణ ,ట్రెజరర్ బొడ్డు ఈశ్వరమ్మ,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ నూతక్కి తారా సింగ్,లేడీ రిప్రజెంటివ్ కోయ దివ్య,సీనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ 1 చావల సాంబశివరావు,సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ 2 వేమూరి సత్యనారాయణమూర్తి,లేడీ రిప్రజెంటేటివ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చావల లక్ష్మీ దుర్గ,జూనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటి మెంబర్స్ 1 కస్తాల శ్రీ చరణ్, 2 దారెల్లి అరుణ్ కుమార్,3 శెట్టి వెంకటేశ్వరరావు, 4 మద్దుకూరి శిరీషలతో నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి అధ్యక్షులు కరీముల్లా బాధ్యతలు స్వీకరించారు. త్వరలోనే ప్రమాణస్వీకారం చేసేటందుకు పరిశీలిస్తున్నట్లు కరిముల్లా తెలిపారు.

# యు టీ ఎఫ్ రణభేరి




**కృత్తివెన్ను,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యం లో ( రణభేరి 3.0)నిరాహారదీక్ష కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యం లో మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నాచౌక్ నందు ఉదయం పది గంటలకు ప్రారంభమైనది. ఈ శిబిరాన్ని రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ ,రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు కొప్పినీడి సూర్యప్రకాష్ మరియు ఇతర నాయకులు దీక్ష లో కూర్చున్న వారికి మెడలో మాల వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ 12 వ పే రివిజన్ కమీషన్ ను వెంటనే నియమించా లని,పెండింగ్ డి ఏ బకాయిలు వెంటనే చెల్లించాలని, మెమో 57 అమలు చేయాలని,హెల్త్ స్కీమ్ తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్ష లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు శౌకత్ హుస్సేన్, బందేల కనకారావు, రంగ నాథ్, ప్రసాద్,ప్రభాకరరావు, అబ్దుల్ వహీద్,పద్మాంజలి,కృతివెన్ను మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు సానా రామకృష్ణ ఉండి పురుషోత్తం జిల్లా కార్యవర్గ సభ్యులు సైకం ఆదినారాయణ,తమ్ము నాగరాజు మరియు అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెడన మున్సిపల్ కమిషనర్ పై సొంటి నాగరాజు ఫైర్

- కమిషనర్ అవినీతి భాగోతం నేడు బట్టబయలు చేస్తా...



**పెడన,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** పెడన మున్సిపల్ కమిషనర్ పక్షపాత వ్యవహార శైలి పట్ల పై పి సి సి బీసీ సెల్ అధ్యక్షుడు శొంఠి నాగరాజు ఫైర్ అయ్యారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బ్యానర్లను తొలగించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో నాగరాజు మాట్లాడుతూ అధికార పార్టీ బ్యానర్లు మాత్రం అలాగే ఉంచి కాంగ్రెస్ పార్టీ వి తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకుల వత్తిడి వల్లే ఇలా చేయవలసి వచ్చిందని కమిషనర్ అనడం శోచనీయం అన్నారు. వాటిని కూడా తొలగించే దమ్ము కమిషనర్ కు ఉందా అని నిలదీశారు. నిబంధనలు అందరికీ ఒకటి కాదా అని ప్రశ్నించారు.

# కంచలలో రబీ ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వీరంకి




**నందిగామ,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కంచల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ రైతులు తో కలసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని రైతులు నష్టపోకుండా ముందుగా రబి ధాన్యం కొనుగోలును ప్రారంభించి రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని వీరాస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంచల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రెసిడెంట్ మాదల సురేష్ బాబు, కంచల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీనివాసరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మందడపు వెంకటరావు, పి ఎ సి ఎస్ ఉపాధ్యక్షుడు పేర్నా సుబ్బారావు,చలమల వెంకటరావు, చనమల రామచంద్రమూర్తి, సంఘం కార్యదర్శి నెలకుదుటి శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచులను సన్మానించిన ఎంపీపీ గద్దల మల్లయ్య





**విస్సన్నపేట,ఏప్రిల్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఐదు సంవత్సరాలు సేవలందించిన గ్రామ సర్పంచులను ఎంపీపీ గద్దల మల్లయ్య, ఎంపీడీవో చిన్న రాట్నాలు ఘనంగా సన్మానించారు. చశీద్రుపట్ల గ్రామ సర్పంచ్ భూబత్తుల బాలకొండయ్య, కలగర సర్పంచ్ దేశి రెడ్డి రమా శ్రీనివాసరెడ్డి, కొండ పర్వ గొట్టిపూళ్ల తిరుమల బాపయ్య రావు (రమేష్ బాబు ), కొర్లమండ దేవారం విజయకుమారి, మారేమండ నందమూరి శ్రీరామచంద్ర, నరసాపురం ఎం నాగమణి, పుట్రాల కే స్వాతి, తాత కుంట్ల ఇన్చార్జి సర్పంచ్ మేడ మల్లయ్య, తెల్ల దేవరపల్లి రాయల నాగరాణి, వేమిరెడ్డిపల్లి పంతంగి విజయ కుమారి, విస్సన్నపేట సాదుపాటి నాగమల్లేశ్వరి, చశీద్రుపట్ల లంబాడి తండా ధారావత్ బోడి తదితరుల పదవీకాలం ముగియనుండటంతో బుధవారం సాయంత్రం మండల ప్రజా పరిషత్తు మీటింగ్ హాలులో ఎంపీపీ గద్దల మల్లయ్య, ఎంపీడీవో చిన్న రాట్నాలు ఆహ్వానం మేరకు హాజరైన సర్పంచులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలగర గ్రామ సర్పంచ్ దేశి రెడ్డి రమా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాకు పదవి ఉన్న లేకున్నా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తూనే ఉంటామని అది జగనన్న మాకు నేర్పిన నైజం అని కలగర గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలకు సంబంధించి అధికారులకు మరియు ప్రజానీకానికి గ్రామం తరపున ఎలాంటి సహాయం కావలసిన తాము అందించేందుకు ఎనీ టైం సిద్ధంగా ఉంటామన్నారు. మారెమండ గ్రామ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ ల పరిపాలన సమన్వయంతో ఉన్నప్పుడే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని మనం సాధించుకోగలమని తమ నందమూరి కుటుంబం సుదీర్ఘకాలంగా రాజకీయాలలో తాను ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొని గ్రామ సర్పంచ్ గా తొలిసారి ఓసి జనరల్ కేటగిరిలో ఎన్నికయ్యానని తాను పడిన ఇబ్బందులను అనుభవాలను గుర్తించుకొని నేను మాట్లాడుతున్నానని ఏ గ్రామ పంచాయతీకి ఎంత నిధులు వచ్చాయి అన్న సమాచారాన్ని అందరికీ తెలిసే విధంగా ఉంచాలన్నారు. విసన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల జీతాల కొరకు తాను ధరించే బంగారం వస్తువులను సైతం తాకట్టు పెట్టి పండుగల సమయాలలో అడ్వాన్స్ జీతాలు ఇచ్చిన పరిస్థితి ఉన్నదని రాజకీయాలంటే ఆటుపోట్లు తప్పవని మనం ఎంత ఎదిగి ఉన్నా అందరితో ఒదిగి ఇమడగలగాలని గురువారంతో తమ పదవీకాలం ముగియనున్నదని తాము పెట్టిన ఖర్చులు,ఆయిల్ బిల్లులు గ్రామపంచాయతీ ఖాతాలో నిధులు లేక లక్షల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని ఇదేవిధంగా అన్ని గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచుల పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉండే అవకాశం ఉంటుందని శుక్రవారం నుంచి జాయిన్ అయ్యే ప్రత్యేక అధికారులు తమ పరిస్థితులను అర్థం చేసుకొని త్వరితగతిన నిధులు విడుదల అయ్యే విధంగా సహకరించాలని కోరారు. పుట్రేల గ్రామ సర్పంచ్ స్వాతి మాట్లాడుతూ రాజకీయాలలో తనకు అనుభవం లేదని ప్రస్తుత వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన ఇచ్చిన భరోసాతోనే గ్రామ సర్పంచ్ గా తన భర్త ఆదేశాలతో పోటీలో నిలవడం జరిగిందని పంచాయతీ పరిధిలో ఏ వార్డులో సమస్య ఉన్న యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునే వారమని ఆమె చెప్పారు. ఎంపీపీ గద్దల మల్లయ్య,ఎంపీడీవో చిన్న రాట్నాలు, డిప్యూటీ ఎంపీడీవో రామమోహన్ సచివాలయం అసిస్టెంట్ దివ్య తదితరులు సన్మానం అనంతరం అడ్వాన్స్ వీడ్కోలు పలికారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# అధ్యాపకులు,విద్యార్థులు పరిశోధన, విశ్లేషణ పై దృష్టి సారించాలి

**- ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు సూచన**

**- కేతనకొండ ఆర్కే ఇంజనీరింగ్ లో జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ ప్రారంభం**





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధన, విశ్లేషణపై దృష్టి సారించాలని వరంగల్ ఎన్ఐటీ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు సూచించారు. కేతనకొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో రెండు రోజులు నిర్వహించే 3వ జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ – ఏటీఈఎస్టీ 2కే26 బుధవారం ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిళ్లను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలన్నారు. విద్యార్థుల మేధస్సును వెలికి తీసే ఒక ఉత్తమ వేదిక ఈ సదస్సు అన్నారు. ఇటువంటి జాతీయ స్థాయి సదస్సులు, ఇన్నోవేషన్స్, రీసెర్చ్ కార్యకలాపాలకు ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల వేదిక కావడం గర్వకారణమని కళాశాల చైర్మన్, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య, ట్రెజరర్ ఎం.గౌరీ అమర్ నాథ్, సెక్రటరీ డాక్టర్ ఎం.మహేంద్రనాథ్ తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో దేశ నలుమూలల నుంచి విచ్చేసిన పరిశోధకులు తమ రీసెర్చ్ పేపర్లను ప్రెజెంట్ చేశారని, వారికి సర్టిఫికెట్లు అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య తెలిపారు. ఎంపికైన పరిశోధన పత్రాలు ప్రతిష్ఠాత్మక జర్నల్స్ లో ప్రచురించనున్నట్లు ఈవెంట్ కన్వీనర్లు డాక్టర్ పత్తి జనార్ధన్, శ్రీరామమూర్తి తెలిపారు.

# గోడ కూలి ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

**ఆలస్యంగా వెలుగులోకి**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 01 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ లో గోడ కూలి ఇద్దరు మహిళలు తీవ్ర గాయాల పాలయ్యారు. గత శనివారం సంఘటన జరిగి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల మేరకు ప్రసాద్ నగర్ లో నివసించే తల్లి తల్లి వేముల మంగ వయసు (50),కూతురు బత్తుల తిరుపతమ్మ వయసు (25) అదేంటో నివాసం ఉంటున్నారు. ఆరు బయట ఉండగా అకస్మాత్తుగా ఇంటి ప్రహరీ కూడా కూలి వీరిపై పడింది. దీంతో తల్లి కూతుర్లు తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో స్పందించి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కూలి చేసుకునే జీవించేవారు, పేదవారికి అవటంతో ప్రభుత్వం స్పందించి మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**కలపాల రంగారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో.....**

## శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 1(వార్తాప్రభ)** హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ లోని వేలేరు ముఖద్వారం వద్ద ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో జీవధ్వజ శిఖర ప్రతిష్ట బుదవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని హనుమాన్ జంక్షన్ కు చెందిన కలపాల రంగారావు,ఉషారాణి, కుమారుడు రవికిరణ్, కుమార్తె రధక నిర్వహించారు.బుధవారం ఉదయం 5 గంటలకు మంగళవాయిద్య గోష్ఠి, మృదంగం, వేణువాదనం, ఉదయం 8 గంటలకు గోపూజ, విశేషపూజలు, పూజావిధానాలు, మాతృ కుంభాభిషేకాలు, 0మండలార్చన, యంత్రార్చన, పఠనాది కార్యక్రమాలు, నిత్య హోమములు, వేదపారి గణపత్యము,ధాన్యాభిషేకము, రుద్రాభిషేకము, ఉదయం గం॥ 9.22 నిమిషాలకు ఉత్తరాభిముఖ నక్షత్రయుక్త పుణ్యకాలంలోలక్ష పుష్పార్చనము నందు యంత్ర స్థాపన, దేవతా విగ్రహ ప్రతిష్ట మహోత్సవము వేద మంత్రాల మధ్య వేద పండితులు నిర్వహించారు..అనంతరం కళ్యాణము, కుంభ దర్శనం, ధ్వజ దర్శనం మహోత్సవములు, విశేష శాంతి కార్యక్రమం,మహానైవేద్యము, పంచామృత స్నానము చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి హనుమాన్ జంక్షన్ చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు గత నెల 28 నుండి కలపాల రంగారావు కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

# చెరువులలో చేపలు పట్టుకొనుటకు బహిరంగ వేలం పాట

**● కుంటముక్కల తూర్పు చెరువు ను రూ. 1,19,000 లకు దక్కించుకున్న శ్రీమన్ నారాయణ ● కుంటముక్కల పడమర చెరువు ను రూ.3,32,000 లకు దక్కించుకున్న కొండా శ్రీకాంత్ ● ఆత్కూరు ఊర చెరువు ను రూ.1,56,500 లకు దక్కించుకున్న ఈ.రామ్ మోహన్ ● వెంకటాపురం,వీరయ్య చెరువులకు వాయిదా పడ్డా వేలంపాట**



**జి.కొండూరు ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి):**ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల పరిధిలో మత్స్యశాఖ ఆధీనంలోని ప్రభుత్వ చెరువులలో 1435 పసలి నుంచి 1437 పసలి అనగా మూడు సంవత్సరముల వరకు చేపలు పట్టుకొను హక్కు కలిగి ఉండేందుకు 01 ఏప్రిల్ 2026 బుధవారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహశీల్దార్ పి.విజయ్ కుమార్,మత్స్య శాఖ అభివృద్ధి అధికారి (ఎఫ్ డి వొ) విజయవాడ బొర్రా తేజస్విని ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు.మండలం లోని కుంటముక్కల గ్రామంలోని తూర్పు చెరువు, పడమర చెరువు కు అలాగే ఆత్కూరు గ్రామ పరిధిలోని ఊర చెరువు వేలం పాట నిర్వహించగా, కందులపాడు గ్రామ శివారు చేగిరెడ్డిపాడు గ్రామ పరిధిలోని వీరయ్య చెరువు, వెంకటాపురం గ్రామంలోని వెంకటాపురం చెరువు లకు నిర్వహించాల్సిన వేలం పాట వాయిదా పడింది.ఈ రెండు చెరువులకు తదుపరి తేదీలో తిరిగి ప్రజా వేలం నిర్వహించబడునని ఎఫ్ డి వొ బొర్రా తేజస్విని తెలిపారు.కుంటముక్కుల తూర్పు చెరువు ను శ్రీమన్ నారాయణ వేలంలో రూ. 1,19,000 కు దక్కించుకున్నారు. కుంటముక్కుల పడమర చెరువు ను కొండ శ్రీకాంత్ రూ. 3,32,000 కు కైవసం చేసుకున్నా రు.అలాగే ఆత్కూరు గ్రామ పరిధిలోని ఊర చెరువు ను ఈ.రామ్ మోహన్ రూ. 1,56,500 లకు వేలంలో దక్కించుకున్నారు.ఈ వేలంప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా,స్థానిక ప్రజలు మరియు సంబంధిత అధికారుల సమక్షంలో వేలం పాట నిర్వహించడం జరిగిందని తేజస్విని వెల్లడించా రు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మత్స్యకార సంఘ సభ్యులు,ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్జి.కొండూరు మండలం గ్రామ ఫిషరీస్ అసిస్టెంట్లు వేములకొండ హరీష్, రామకృష్ణ, ఫీల్డ్మన్ రంగా రావు పాల్గొన్నారు.

# చేనేతకు చేయూత

**మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం - డాక్టర్ చప్పిడి**



**కాకినాడ రూరల్ ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)** చేనేతకు చేయూతనిచ్చి మామూలు మగ్గాలకు 200 యూనిట్లు ఎలక్ట్రిక్ మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. పేదలకు సేవలో భాగంగా ఈరోజు స్వామి నగర్ గంగనాపల్లి కొవ్వాడ తదితర గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా లోకేష్ పాదయాత్రలో చేనేత కార్మికులకు ఏ విధమైన భరోసా ఇచ్చారో దాన్ని ఇప్పుడు కచ్చితంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిందని తెలియజేశారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి దివ్యాంగులకు బాసటగా నిలిచారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ సారిధ్యంలో అనేక పంచాయతీ సంస్కరణలు తీసుకురావటం సుమారు రెండు లక్షల 50 వేల ఇల్లు నిర్మించి పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చారని తెలియజేశారు. ఎంతోమందికి లబ్ధి చేకూరేలా సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలిపారు. కార్యక్రమంలో రమణ, రాజీవ్, నాగబాబు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక....




**నూజివీడు, ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)** నియోజకవర్గంలోని అన్నవరం గ్రామం, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అన్నవరంలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ కు ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులు ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయకుమారి తెలిపారు. గుండుబోయిన. వసంత్ కుమార్,మూడుముంతల. చైతన్యలక్ష్మి, నడికట్ల. సూర్యతేజ ఎంపికైనారు. 2025-2026 విద్యాసంవత్సరము డిసెంబర్ లో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి స్కాలర్షిప్ కు ఎంపికైనారు అని తెలియచేశారు. ఈ స్కాలర్షిప్ కు ఎంపికైన వారికి కేంద్ర ప్రభుత్వము నాల్గు సంవత్సరములపాటు సంవత్సరము నకు12,000 రూపాయిల చొప్పున స్కాలర్ షిప్ అందచేస్తారు.ఈపరీక్ష ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహిస్తారు. ఈ స్కాలర్ షిప్ ఎంపికైన వారికి తొమ్మిది, పదవతరగతి,ఇంటర్ రెండు సంవత్సరములు చదువు కొనసాగించువారికి ఈ పారితోషకము అందిస్తారు. ఇది పేద విద్యార్థులకు పై తరగతులు చదువు కొనటానికి ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు.గత మూడుసంవత్సరములుగా అన్నవరం విద్యార్థులు ఈ స్కాలర్ షిప్ కు ఎంపిక అవుతూ వస్తున్నారని, అదే తరహాలో ఈ సంవత్సరము కూడా ఎంపిక అవటం పట్ల గ్రామస్తులు, విద్యాకమిటీవారు ప్రధానోపాధ్యాయల వారిని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయలను,మరియు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేంద్రరావు, నాగరాజు, ఫిలోమిన,జయకుమారి, దుర్గామల్లేశ్వరరావు, వెంకట రమణ, రాజేంద్రప్రసాద్,భోగి ప్రసాద్, కృష్ణకుమారి పాఠశాలవ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్ర పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులతో గ్రామీణాభివృద్ధి



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 1(వార్తాప్రభ)**గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిరుపేద కూలీలకు పని కల్పించటంతోపాటు రైతులకు ఎంతో ఉపయోగకరమని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఈరోజు ఉదయం ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణతో కలిసి ఊర చెరువు సప్లయ్ చానల్ దగ్గర ఉపాధి హామీ పనులను పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ బాపులపాడు మండలంలో 2026 – 2027లో చెరువులు పూడికతీత, కట్టలు బలపరచటం, రైతుల పొలాల్లో 100 పంటకుంటల నిర్మాణం, జలవనరుల శాఖకు సంబంధించిన పంటబోదులు, కాలువల పూడికతీత, అయిదు ఎకరాలలోపు సన్న, చిన్నకారు రైతులకు పామాయిల్ మొక్కలు గోతులు తీసి వేయటం తదితర 1500 పనులు 25 కోట్ల అంచనాతో చేయటానికి ప్రణాళిక చేయటం జరిగిందని దీనిని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని కోనేరు చెరువును జల పుష్కరిణి పథకంలో అభివృద్ధి చేయాలని ఉపాధిహామీ పథకం ఉన్నతాధికారులకు గ్రామ ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మవరపు వెంకటరమణ గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, మెరుగుమాల వెంకట రత్నం, ధర్మవరపు శ్రీనివాసరావు వెల్ఫేర్ అసిస్టెంట్ రామకృష్ణ ఇంజనీరింగ్ అసిస్టెంట్ మందపాటి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రజలకు చేసిందేమిలేదు.

**-మాజీ మంత్రి, జగ్గంపేట వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం**



కిర్లంపూడి, ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)తిరుపతి లడ్డుపై రాజకీయం చేయడం తప్ప కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిందేమిలేదని మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి దాడి రాజగోపాల్ (రాజా)కార్యాలయంలో రాజా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి తోట నరసింహం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోట నరసింహం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో లక్షలాది మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను కేటాయించడమే కాకుండా హౌసింగ్ రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్కరికి సెంటు భూమి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.కానీ గత వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్లను తమవిగా చూపిస్తూ ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల సంక్షేమం కోసం నిజంగా ఏం చేశారో చెప్పలేని స్థితిలో ఉన్న ప్రభుత్వం, గత పనులను తమవిగా చెప్పుకోవడం సిగ్గుచేటని తోట నరసింహం వ్యాఖ్యానించారు. తిరుపతి లడ్డు అంశాన్ని ప్రస్తావిస్తూ, దానిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించు కుంటున్నారని విమర్శించారు. సంబంధిత నివేదికల్లో కల్తీ జరగలేదని విచారంలో స్పష్టంగా తేలినప్పటికీ ప్రజల్లో అనుమానాలు రేకెత్తించేలా తప్పుడు ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారానికి బాధ్యులైన చైర్మన్ బి.ఆర్. నాయుడుపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. సోషల్ మీడియాలో ఆయనకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్న నేపథ్యంలో, నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే తమ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వానికి, టీటీడీ బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు కళ్ళు తెరవాలని శనివారం జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పవిత్ర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తోట నరసింహం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెనగంటి రాజేష్, వేగి రామకృష్ణ, పాముల చంటి,తుమ్మల రాజా,దాడి పెదబుజ్జి,యల్లపు నానాజీ,శరకణం సంతోష్,పిట్టా లోవ, టాటా శ్రీను, దాడి చిన్ని రాజ్ గోపాల్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## తరకటూరు గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం



**పెడన ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన నియోజకవర్గం గూడూరు మండలం తరకటూరు గ్రామంలో సర్పంచ్ చిన్నం వెంకట రమణమ్మ తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రగడ్డ సత్యనారాయణ నీటి సంఘం అధ్యక్షులు యర్రపోతూ అయ్యప్ప ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు బుధవారం ప్రారంభమైనట్లు ఫీల్డ్ అసిస్టెంట్స్ యోగేశ్వరరావుతెలిపారు. గ్రామస్తుల ఉపాధి హామీ పనులను నిర్దేశించిన కొలతలను బట్టి చేయాలన్నారు. ప్రతిరోజు విధిగా పనులకు వచ్చి హాజరు శాతాన్ని నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు కాట్రగడ్డ కృష్ణ పెడన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సాయన సోమయ్య గల్లా ఆంజనేయులు యర్ర పోతు శివయ్య జనసేన నాయకులు తరకటూరు గ్రామం చెన్నకేశవ స్వామి ఆలయం చైర్మన్ కాట్రగడ్డ కేశవ 9వబూతు ఇంచార్జి శీలం సునీల్ కుమార్ కో–ఆపరేటివ్ బ్యాంక్ మెంబర్ గుర్రం సురేష్ బాబు చిన్నం చంటేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# ఎస్ఐ పైడి బాబుకు మెమొంటోను అందజేసిన సేవా భారతి నాయకులు




**కృత్తివెన్ను ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం లో గతకొన్ని రోజులుగా మండల పరిధిలోని పదహారు పంచాయతీ లో అయోధ్య రామరథం యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలో యాత్రకు సహకరించిన కృత్తివెన్ను ఎస్ ఐ ఏ.పైడిబాబుకి సేవా భారతి విజయవాడ వారిచే మెమెంటో అందచేసారు.మెమెంటో అందించిన వారు కృత్తివెన్నుమండల టీ డీ పీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య, భస్వాని నీలాజలం,పాశం శ్రీనివాసరావు, వారు మాట్లాడుతూ మండలం లో యాత్ర దిగ్విజయంగా పూర్తిచేసినందుకు సహకరించిన మండల ప్రజలకు పోలీసువారికి ధన్యవాదాలు తెలిపారు..

# జీజీహెచ్ కు కార్డియాలజీ నిపుణులను నియమించాలి



**కాకినాడ ఏప్రిల్ 1: :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన ఎంఎన్.హరేధిర ప్రసాద్ ను జిల్లా యువజన సంఘాల కార్యదర్శి,ఆర్టిఐ జిల్లా సభ్యులు గేదెల శ్రీనివాస్ కలెక్టరు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భ ంగా జిల్లాలో సమాచార హక్కు చట్టంను సమర్ధ వంతంగా అమలు చేయాలని కోరారు.ముఖ్యంగా నిరుపేదల ఆరోగ్య ప్రదాయిని అయిన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో గుండె వ్యాధికి సంబంధించిన వైద్యులు లేకపోవడంతో నిరుపేదలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని జీజీహెచ్ కు గుండె వ్యాధి నిపుణులను నియమించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# అబాకస్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేత



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 01 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని గుంటుపల్లి సెంటెన్స్ పాఠశాలలో అబాకస్, వేదిక్ మ్యాథ్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపల్ బైజయంతి బుధవారం మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేశారు. గూగుల్ ఫ్లెక్స్ కంపెనీ సౌజన్యంతో పాఠశాలలో అబాకస్ వేదిక్ మ్యాథ్స్ బోధన నిర్వహించారు. సంవత్సర అంతంలో 1 నుండి 8 తరగతి వరకు లెవెల్ పూర్తి పరీక్షలు నిర్వహించారు. వీటిలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బైజయంతి మాట్లాడుతూ లెక్కలను సులువుగా చేసేందుకు అబాకస్ వేదిక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధన చేస్తున్న అబాకస్ మరియు వేదిక్ ఉపాధ్యాయురాలు షేక్ మెహబూబీ ను అభినందించారు.

# పదవీకాలం ముగుస్తున్న సర్పంచ్ వార్డు సభ్యులకు సత్కారం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో పంచాయతీ ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా నిర్వహించి ఏప్రిల్ 2 నా పదవి కాలం ముగుస్తుండడంతో సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలికారు. సర్పంచ్ ఆశ నళినీ శిలాఫలకం లో పేర్లను పరిశీలించారు, సాహచన ప్రజా ప్రతినిధులును సత్కరించి బహుమతులు అందజేశారు.సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ ఆశా నళిని ఘనంగా సత్కరించారు. పదవి కాలంలో గ్రామ అభివృద్ధికి చేసిన కృషిని, ఐదేళ్లు పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగులు మీరా, మాజీ సొసైటీ సభ్యులు సయ్యద్ జానీ,మాజీ సర్పంచ్ అంకశాల నాగేశ్వరరావు, సయ్యద్ మస్తాన్, ఉప సర్పంచ్ కొమ్మూరు శివరామకృష్ణ, అచ్చారావు, కోమ్మూరు రాజారావు, పయ్యావుల రాము, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేష్



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 1( వార్త ప్రభ )** గత సోమవారం ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది బుధవారం సీఎం నివాసంలో మంత్రి లోకేష్ ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల ప్రధాన సమస్యల గురించి చర్చించడం జరిగింది అనంతరం మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి పరిష్కార మార్గంగా ముందుకు తీసుకెళ్దాం అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ హైదరాబాద్ ఏసిపి కిరణ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణుల డైరెక్టర్లు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన తునికి పాటి శివా తదితరులు పాల్గొన్నారు.